రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ — ప్రతి క్షణం - ప్రజల కోసం — తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571



# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక








ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 198, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 బుధవారం - 09 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-


## ఎన్నికల్లో అతవిశ్వాసం పనికిరాదు : హర్యానాలో ఒక్క సీటూ రాకపోవడంపై కేజ్రీవాల్




హర్యానా ఎన్నికల ఫలితాలు గుణపాఠమన్న కేజ్రీవాల్

ఏ ఎన్నికలనూ తేలికగా తీసుకోవద్దన్న మాజీ సీఎం

ప్రతి ఎన్నిక... ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదని వ్యాఖ్య

ఢిల్లీ : ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, మిగతా..2లో

## జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గెలుపు


2

6 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచిన వినేశ్ ఫొగాట్

ప్రారంభంలో ఆధిక్యత ప్రదర్శించిన బీజేపీ అభ్యర్థి

ఏడో రౌండ్ నుంచి ఆధిక్యంలోకి వచ్చిన ఫొగాట్

ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ రెజ్లర్ మిగతా..2లో

## అతిపెద్ద 3డి-ప్రింటెడ్ భవనం ప్రారంభం..ఎక్కడో తెలుసా?


2

షాబాజ్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ KTG కృష్ణన్ ప్రారంభించారు

ప్రాజెక్ట్, సైనిక మౌలిక సదుపాయాలలో ఒక పెద్ద ముందడుగును వేయనుంది

నాణ్యమైన వసతి కల్పించడంతోపాటు గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే: కేటీఆర్



- చిరుద్యోగుల చేతిలో డబ్బుల్లేక సరుకులు కొనలేకపోతున్నారన్న కేటీఆర్
- ఔట్ సోర్సింగ్ మొదలు గెస్ట్ లెక్చరర్స్ వరకు ఎవరికీ జీతాల్లేవన్న కేటీఆర్
- ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్న మాటలు ఎక్కడకు పోయాయని ప్రశ్న

2

# మూసీ మీద అంత మొండితనం ఎందుకు రేవంత్?


"అది విషతుల్యం. మురికిమయం అయిపోయింది

మూసీని సుందీకరించే విషయంలో ఇప్పటివరకు పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు

తాజా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం గట్టి కమిట్ మెంట్ తో ఉన్నారు

మూసీ నిర్వాసితులకు రూ.10వేల కోట్లు ఇచ్చేందుకు సహకరించరా?

హైదరాబాద్ : పాలకుడిగా ఉన్న వ్యక్తి ప్రతిష్ఠాత్మకంగా ఒక ప్రోగ్రాంను భావించిన తర్వాత.. దాని నుంచి వెనక్కి తగ్గిన దాఖలాలు కనిపించవు. కొన్ని ప్రాజెక్టులు పాలకులకు వరంగా మారితే.. మరికొన్ని మాత్రం శాపంగా మారతాయి. మూసీని సుందీకరించే విషయంలో మిగతా..2లో



హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగంలో భాగంగా మూసీ మీద.. దాన్ని మార్చే విషయంపై తనకున్న కమిట్ మెంట్ ను మరోసారి తన మాటలతో స్పష్టం చేశారు. మూసీ నది పేరును తమ పిల్లలకు పెట్టేలా ప్రక్షాళన చేస్తానని వ్యాఖ్యానించటం గమనార్హం.


## కొవ్వొత్తులకే రూ.23 కోట్లా.. రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?


2లో

బుడమేరు వరద సాయం లెక్కలపై వైసీపీ సెటైర్లు

- చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమ
- విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది
- ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది

## అమరావతికి ఇక నుంచి - కేంద్రం కీలక నిర్ణయం..!!


2

- ఏడీబీ రాజధానికి రూ 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం
- అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పైన కేంద్రంతో చర్చలు
- రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ

## బీఆర్ఎస్‌కు కొత్త నాయకత్వం అవసరమా..? కేడర్ అదే కోరుకుంటున్నదా..?

- టీఆర్ఎస్‌ను కాస్త బీఆర్ఎస్ పార్టీగా మార్చినప్పటికీ ప్రజలు మద్దతుగా నిలుస్తూ వచ్చారు
- రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీనే ఆదరించారు ప్రజలు
- పది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీ పాలైంది
- ఈ క్రమంలో నాయకత్వాన్ని మారిస్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని టాక్ నడుస్తోంది


2లో

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమం క్రమంలో టీఆర్ఎస్ అంటే ప్రజలకు ఓ సెంటిమెంట్.. ఓ భరోసా. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఊరూరా గులాబీ జెండాలను ఎగురవేశారు. కేసీఆర్ నేతృత్వంలో పుట్టుకొచ్చిన పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అక్కున చేర్చు కున్నారు. పెద్దమొత్తంగా ఆదరించారు. అలా.. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీకి తిరుగు లేకుండా పోయింది. మిగతా..2లో

## తెలంగాణలో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు



పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్ : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉరుములు, మిగతా..2లో

## ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా హర్యానా ట్రెండ్స్ ఉన్నాయి: శశి థరూర్


2

- హర్యానాలో ఊహించని విధంగా లీడ్ లోకి వచ్చిన బీజేపీ
- ఎన్నికల ఫలితాల చివరి వరకు వేచి చూద్దామన్న శశి థరూర్
- బీజేపీ లీడ్ లోకి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వ్యాఖ్య

ఢిల్లీ : హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మిగతా..2లో




## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్..

- పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది
- నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం
- 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా.

అమరావతి : ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామి కావడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులు చకచకా వచ్చేస్తున్నాయి.

## ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?


2లో

- హర్యానా కౌంటింగ్.. ఈసీ వెబ్‌సైట్ అప్‌డేట్‌లో జాప్యంపై కాంగ్రెస్ ఫిర్యాదు
- తమదే గెలుపు అంటూ ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు హర్యానా ఫలితాలు షాక్
- ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోరులో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోంది

## ఎన్నికల్లో అతవిశ్వాసం పనికిరాదు : హర్యానాలో ఒక్క సీటూ రాకపోవడంపై కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేసి ఖాతా కూడా తెరవలేదు. 90 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 47, కాంగ్రెస్ 37, ఐఎన్ఎల్డీ 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇతరులు మూడు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. కానీ 90 సీట్లకు గాను 89 స్థానాల్లో పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కచోటా విజయం దక్కించుకోలేకపోయింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఈ ఫలితాలు (హర్యానా ఎన్నికలు) అతిపెద్ద గుణపాఠం... ఎప్పుడూ అతివిశ్వాసం ఉండరాదని కేజ్రీవాల్ అన్నారు. హర్యానాలో ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉంటాయో చూద్దామని వ్యాఖ్యానించారు. ఏ ఎన్నికలను కూడా తేలికగా తీసుకోవద్దని సూచించారు. ప్రతి ఎన్నిక, ప్రతి సీటు కూడా ఎంతో క్లిష్టమైనదన్నారు.

## జులానా నుంచి మాజీ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గెలుపు

మొదటి పేజి తరువాయి

వినేశ్ ఫొగాట్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్‌పై 6,015 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొదటి ఆరు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత నుంచి ప్రతి రౌండ్‌లోనూ వినేశ్ ఫొగాట్ మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ఆరో రౌండ్ ముగిసే సమయానికి వినేశ్ ఫొగాట్ 1,200 ఓట్ల వెనుకంజలో ఉన్నారు. అయితే 7వ రౌండ్‌లోకి వచ్చేసరికి వినేశ్ ఫొగాట్ 38 ఓట్ల ఆధిక్యంలోకి వచ్చారు. ఆ తర్వాత ఆమె మెజార్టీ క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా, జులానా అసెంబ్లీ స్థానంలో వినేశ్ ఫోగాట్ గెలవడం ఓ విశేషమైతే, ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ 19 ఏళ్ల తర్వాత చేజిక్కించుకోవడం మరో విశేషం. వినేశ్ ఫొగాట్ విజయం సాధించడంతో మరో రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు... ఇది కేవలం జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు, అలాగే మూడు నాలుగు పార్టీల మధ్య పోరు కాదని పేర్కొన్నారు. ఈ పోరు బలమైన అణిచివేతశక్తులతో జరిగిన పోరు అని పేర్కొన్నారు. ఈ పోరులో వినేశ్ ఫొగాట్ గెలిచిందని రాసుకొచ్చారు.

## అతిపెద్ద 3ఢి-ప్రింటెడ్ భవనం ప్రారంభం..ఎక్కడో తెలుసా?

ఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని మొరార్ కంటోన్మెంట్‌లో జవాన్ల కోసం నిర్మించిన మొదటి 3డీ ప్రింటెడ్ భవనాన్ని భారత సైన్యం ఆధ్వర్యంలో ప్రారంభించారు. సైనిక నిర్మాణాలలో నూతన ఆవిష్కరణలకు రూపొందించిన ప్రణాళికల్లో భాగంగా మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ , తెలంగాణకు చెందిన సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ భాగస్వామ్యంతో చేపట్టిన ఈ వినూత్న ప్రాజెక్ట్, సైనిక మౌలిక సదుపాయాలలో ఒక పెద్ద ముందడుగును వేయనుంది. దీన్ని షాబాజ్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ KTG కృష్ణన్ ప్రారంభించారు. ఈ అత్యాధునిక బ్యారక్ రిమోట్ క్లిష్టతరమైన, సవాలుగా ఉన్న భూభాగంలో సైనికులకు సమర్థవంతమైన గృహ సముదాయాన్ని, అవసరాన్ని సూచిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అధునాతన నిర్మాణ పద్ధతులను ఉపయోగించడం ద్వారా, జవాన్లకు నాణ్యమైన వసతి కల్పించడంతోపాటు గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇండియన్ ఆర్మీ తన సిబ్బందికి గృహనిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అధునాతన నిర్మాణ సాంకేతికతలను విస్తరించేందుకు సిద్ధం అయ్యింది.

## ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?

ఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. రౌండ్ రౌండ్‌కు అంచనాలు మారుతున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందంటూ అన్నీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా.. ఫలితాలు అందుకు విరుద్ధంగా వెలువడుతున్నాయి. ఫలితాల్లో తొలుత కాంగ్రెస్ దూసుకెళ్లగా తరువాత ఢీలా పడింది. అతితక్కువ స్థానాల్లో లీడ్‌లో ఉన్న బీజేపీ ఒక్కసారిగా పుంజుకుంది. ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోరులో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోంది. వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకెళ్తుంది. అయతే తమదే గెలుపు అంటూ ధీమాగా ఉన్న కాంగ్రెస్‌కు హర్యానా ఫలితాలు షాక్‌ను ఇవ్వడంతో.. ఎన్నికల ఫలితాలు వెల్లడించడంలో ఆలస్యం జరుగుతోందంటూ హస్తం పార్టీ మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల కమిషన్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఉదయం 9 మరియు 11 గంటల మధ్య ఈసీ వెబ్‌సైట్‌లో ఫలితాల అప్‌డేట్ లేదని, మందకొడిగా సాగుతోందని లేఖలో పేర్కొంది. మీడియాలో వస్తోన్న ఫలితాల సరళితో పోల్చినప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ ఆలస్యంగా ఉంటుందని తెలిపింది. వెబ్‌సైట్‌ను వాస్తవమైన, ఖచ్చితమైన గణాంకాలతో అప్‌డేట్ చేయాలంటూ తమ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని ఈసీని కోరింది. దీనివల్ల హానికరమైన తప్పుడు వార్తలను నివారించవచ్చని తెలిపింది. మరోవైపు ఈసీ వెబ్‌సైట్ అప్‌డేట్‌లో జాప్యంపై కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. 'లోక్‌సభ ఎన్నికల ఫలితాల సమయంలో మాదిరిగానే.. హర్యానా కౌంటింగ్ ఫలితాల సరళిని కూడా ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయడంలో జాప్యం కనిపిస్తోంది. కాలం చెల్లిన, తప్పుదోవ పట్టించే ట్రెండ్స్‌ను షేర్ చేస్తూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోందా..?ఈ అంశంపై ఇసికి ఫిర్యాదు చేశాం. మా ప్రశ్నలకు ఈసీ సమాధానమిస్తుందని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.

## దండగమారి పాలనలో పండుగపూట కూడా పస్తులే: కేటీఆర్

హైదరాబాద్ : దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులేనంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉద్యోగులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కేటీఆర్ పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దసరా దగ్గరకు వచ్చినప్పటికీ ఉద్యోగుల చేతిలో డబ్బులు లేక సరుకులు కొనుగోలు చేయలేకపోతున్నారని రాసుకొచ్చారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బం దికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్... పంచాయతీ కార్మికులు... మున్సిపాలిటీ కార్మికులు... ఆసుపత్రి సిబ్బంది... హాస్టల్ వర్కర్స్... గెస్ట్ లెక్చరర్స్... ప్రతీ శాఖలోనూ వేతనాల్లేక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారని పేర్కొ న్నారు. కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని రాసుకొచ్చారు. ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటు పోయాయని నిలదీశారు. దసరా దగ్గరకు వచ్చి నప్పటికీ సరుకులు కొనడానికి ఉద్యోగుల చేతిలో నయాపైసా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పెడితే బతుకుబండి ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ 10 నెలల పాల న లో తెచ్చిన రూ.80 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిరుద్యోగులు, చిన్న జీతాల కార్మికుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అమరావతికి ఇక నుంచి - కేంద్రం కీలక నిర్ణయం..!!



అమరావతి : ఏపీ రాజధాని అమరావతి పై వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రాజధానికి రూ 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సంసిద్దత వ్యక్తం చేసాయి. ఇదే సమయంలో అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ పైన కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశమైన వేళ అమరావతి కనెక్టివిటీ పైన కీలక హామీ దక్కింది.

అమరావతి కోసం

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా మొదటి రోజు బిజీగా గడిపిన చంద్రబాబు, ఈ రోజు కూడా వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు కొనసాగిస్తున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి – హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి–రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించారు.

కేంద్రం హామీ

అదే విధంగా.. రాజధాని అమరావతికి అన్ని జిల్లాల కనెక్టివిటీ, అమరావతి – హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే, అమరావతి – రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ వంటి కీలక అంశాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. నిధుల కేటాయింపు తో పాటుగా రాజధాని నిర్మాణంలో భాగంగా కనెక్టివిటీ ఏర్పాటు పైన చర్చించారు. ఈ సమయంలో గడ్కరీ నుంచి చంద్రబాబుకు హామీ దక్కింది. తన శాఖ నుంచి అమరావతికి పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. అదే సమయంలో జాతీయ రహదారికి అమరావతి కనెక్టివిటీ దిశగా ఇప్పటికే చేసిన నిర్ణయాలు..అమలు ప్రతిపాదనల గురించి ఇద్దరూ చర్చించారు.

వరుస భేటీలు

ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి కుమార స్వామితో భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అంశం పైన చర్చిస్తున్నారు. సెయిల్ లో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ విలీన ప్రతిపాదనల పైన చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం పైన ప్రధానితోనూ చంద్రబాబు చర్చించారు. ఇక, సాయంత్రం 4:30కు కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో,5:45కు కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో చంద్రబాబు సమావేశం అవుతారు. రాత్రి 8 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ చంద్రబాబు భేటీ .

## పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల

మొదటి పేజి తరువాయి

ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఉన్న నేపథ్యంలోనే కేంద్రం ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంది. పోలవరం నిర్మాణానికి సంబంధించి 2,800 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో రూ.800 కోట్లు పాత బకాయిల కింద, 2000 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద చెల్లించినట్లు అధికారుల వివరణ ఇచ్చారు. నెల క్రితం 30,436 కోట్ల రూపాయల రెండో డీపీఆర్‌ను ఆమోదించింది కేంద్ర కేబినెట్. ఆ మేరకు రూ. 2,800 కోట్ల ను తాజాగా విడుదల చేసింది. దీంతో హర్షం వ్యక్తం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మొదటి డీ పీ ఆర్ కంటే రూ. 12,157 కోట్ల అదనంగా రెండో డీ పీ ఆర్ ఆమోదం పొందడంతో ఆ నిధులను రెండేళ్లలో ఇవ్వనున్నట్టు కేంద్రం బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 6వేల కోట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 6,157 కోట్లు ఇస్తామన్న కేంద్రం,

తాజాగా రూ. 2,800 కోట్లను విడుదల చేసింది.

రెండో డీపీయర్ రూ.30,436 కోట్లకు ఆమోదం

పోలవరం నిర్మాణం దశాబ్దాల కల. దాదాపు స్వాతంత్రం వచ్చినప్పటినుంచి ఈ డిమాండ్ ఉన్నా 2004 తర్వాత దానిపై ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాయి. మొదట్లో దాని నిర్మాణ అంచనా రూ.10 వేల కోట్ల నుంచి ఏళ్లు గడిచే కొద్దీ అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మొదటి డీ పీ ఆర్ ను ప్రధాని మోదీ 1.0 ప్రభుత్వం రూ. 18,279 కోట్లకు ఆమోదం తెలిపింది. అయితే భూ సేకరణ, నిర్వాసితుల పునర్నిర్మాణ వ్యవహారాలు భారీగా పెరగడంతో ఒకానొక దశలో దాని వ్యయం రూ. 30, 436 కోట్లుగా అంచనా వేసి రెండో డీ పీ ఆర్ ను పంపారు. దాన్ని మోదీ 3.0 ప్రభుత్వం నెల కిందట ఆమోదించి బ్యాలెన్స్ అమౌంట్ రూ. 12,157 కోట్లను రెండేళ్లలో ఇస్తామని బడ్జెట్ లో పేర్కొంది. ఆ మేరకు తాజాగా రూ. 2,800 కోట్లు విడుదల చేసింది.



ప్రస్తుత అంచనా రూ. 60 వేల కోట్లు

వాస్తవానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, భూ సేకరణకు చెల్లించాల్సిన బకాయిలు, నిర్వాసితుల పునర్నిర్మాణం ఖర్చు ఏటికేడు భారీగానే పెరుగుతూ ఉంది. మొదట్లో రూ. 18,257 కోట్లు, రెండో డీ పీ ఆర్ తయారు చేసింది 2018 లో అయితే అప్పుడు దాని అంచనా వ్యయం రూ. 30,436 కోట్లు. తర్వాత మళ్ళీ ఐదేళ్లు పూర్తి కావడం తో తాజాగా అది రూ. 60 వేల కోట్ల వరకు చేరి ఉంటుందని అంచనా. అయితే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో మొదట భూ సేకరణ చెల్లింపు అంశం పై కేంద్రం కొంత ఆలోచించినా తాజాగా రాష్ట్రం, కేంద్రం లోనూ ఎన్ డీ ఏ నే ఉండడం తో మూడో డీ పీ ఆర్ ను కూడా త్వరలోనే కేంద్రానికి పంపి ఆమోదింపచేసుకోవాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

ప్రాజెక్టు సందర్శకుల ఖర్చు రూ. 23 కోట్లు విడుదల

గత తెలుగుదేశం ప్రభుత్వం 2018-19 మధ్య పోలవరం నిర్మాణాన్ని సందర్శించే సామాన్య జనానికి ఉచిత బస్ లు, అక్కడ భోజన సదుపాయం కల్పించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ నిధులను ఇవ్వకపోవడం తో కాంట్రాక్టర్ హైకోర్టు కు వెళ్లడంతో 12 శాతం వడ్డీతో చెల్లించాలని కోర్టు ఆదేశించింది. దీంతో రూ. 23 కోట్లను ఆ బకాయిల కింద విడుదల చేసింది ప్రభుత్వం.

## మూసీ మీద అంత మొండితనం ఎందుకు రేవంత్?

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దాన్ని టేకప్ చేయటం అంటే.. కుక్క తోకను పట్టుకొని గోదారి ఈదినట్లుగా గ్రహించిమధ్యలోనే వదిలేశారు. అందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పెద్ద ఉదాహరణగా చెప్పొచ్చు. ఆయన ఏదైనా విషయాన్ని సీరియస్ గా తీసుకుంటే.. దాని లెక్క తేల్చే వరకు వదిలి పెట్టరు. అదే సమయంలో తాను అనుకున్నది తలకు మించిన అంశంగా భావిస్తే.. దాన్ని ఇట్టే వదిలేస్తారు. అందుకు నిదర్శనంగా హైదరాబాద్ మహానగరానికి సంబంధించిన కొన్ని అంశాలు కనిపిస్తాయి. హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లుగా మారుస్తానని.. మూసీని అత్యద్భుతంగా చేస్తానని.. బోట్లలో షికార్లు కొట్టేలా చేస్తానని.. నగర వ్యాప్తంగా ఉన్న అక్రమ కట్టడాల అంతు చూస్తానని.. నల్లాల మీద ఉన్న ఇళ్లను కొట్టేస్తానని.. ఎంత పెద్ద వర్షం పడినా.. నగరంలో నీళ్లు అన్నది నిలవకుండా ఉండేలా చేస్తా.. ఇలా చాలానే మాటలు చెప్పారు. కానీ.. తాను చెప్పినవేమీ అంత సులువైన అంశాలు కావన్న విషయాన్ని గుర్తించిన కేసీఆర్.. వాటిని మధ్యలోనే వదిలేశారు. మూసీ విషయాన్ని మూసీకే వదిలేశారు. కానీ.. తాజా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం గట్టి కమిట్ మెంట్ తో ఉన్నారు. తన హయాంలో మూసీని డెవలప్ చేయాలని.. దాని రూపురేఖలు మార్చటం ద్వారా చరిత్రలో తాను నిలిచిపోవాలన్నట్లుగా ఆయన తీరు ఉంది. ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శల్ని మూటకట్టుకుంటున్నా.. ఆయన మాత్రం మూసీ విషయంలో తగ్గేదేలె అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా (ఆదివారం రాత్రి) హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగంలో భాగంగా మూసీ మీద.. దాన్ని మార్చే విషయంపై తనకున్న కమిట్ మెంట్ ను మరోసారి తన మాటలతో స్పష్టం చేశారు. మూసీ నది పేరును తమ పిల్లలకు పెట్టేలా ప్రక్షాళన చేస్తానని వ్యాఖ్యానించటం గమనార్హం. కాళేశ్వరంపై రూ.లక్ష కోట్లను కుమ్మరించారని.. మూసీ నిర్వాసితులకు రూ.10వేల కోట్లు ఇచ్చేందుకు సహకరించరా? అని ప్రశ్నించారు. కేటీఆర్.. హరీశ్.. ఈటల మూసీ నదీ పరీవాహకంలో ఉంటే జనాల బాధలు తెలుస్తాయని పేర్కొన్నారు. క్రిష్ణా.. గోదావరి.. గంగ.. యమున.. సరస్వతి.. కావేరి అంటూ నదుల పేర్లు తమ పిల్లలకు పెట్టుకునే తల్లిదండ్రులు.. మూసీ పేరును ఎందుకు పెట్టటం లేదని ప్రశ్నించిన ముఖ్యమంత్రి రేవంత్.. "అది విషతుల్యం. మురికిమయం అయిపోయింది. అందుకే దానిని ప్రక్షాళన చేపట్టాలని భావించాం. మూసీ వద్దకు ఇలా వచ్చి అలా వెళ్లటం కాదు. కేటీఆర్.. హరీశ్.. ఈటల వారం రోజులు మూసీ పరివాహక నివాసాల్లో ఉండండి. ప్రజలు పడే బాధలు..కష్టాలు తెలుస్తాయి" అని వ్యాఖ్యానించారు. భాక్రానంగల్.. నాగార్జునసాగర్.. శ్రీశైలం.. శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు ఎన్ని విపత్తులు వచ్చినా చెక్కు చెదర్లేదన్న సీఎం.. "హైదరాబాద్లో హైకోర్టు.. అసెంబ్లీ.. చార్మినార్ లాంటి ఎన్నో అద్భుత చారిత్రక కట్టడాలు ఉన్నాయి. వందల ఏళ్లు అయినా చెక్కు చెదరకుండా ఠీగా నిలిచాయి. అలాంటి కట్టడాలు నిర్మించిన ఇంజనీర్లనుఆదర్శంగా తీసుకుంటారా? పదేళ్లలోనే కుప్పకూలిన కాళేశ్వరం కట్టిన వారిని అనుసరిస్తారా? వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు. ఆలోచించుకోవాలి" అని పేర్కొన్నారు. రూ.1.50లక్షల కోట్లకు పెంచిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంకా పనులు మిగిలే ఉన్నాయని.. మల్లన్నసాగర్ నిర్మించిన చోట



భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు ముందే నివేదిక ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టులో ఏ రోజూ 15 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు నింపలేదన్న సీఎంరేవంత్.. "మీరు ఎలా కట్టారు? ఎక్కడ కట్టారు? అనే దానిపై విచారణకు సాంకేతిక నిపుణులను నియమిద్దాం. దాని వెనకాల ఉన్న మర్మమేంటో బయటపెడదాం"అని వ్యాఖ్యానించారు. ఇరవైఏళ్లుగా పేదోళ్ల మధ్య.. ప్రజాజీవితంలో తాను ఉన్నానని.. ఇల్లు కూలితే ఎంత బాధ ఉంటుందో తనకు తెలీదా? అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆ దుర్గంధంలోనే బతకాలా? వారికిమంచి భవిష్యత్తు ఉండొద్దా?అని ప్రశ్నించారు. "రూ.లక్ష కోట్లు కాళేశ్వరం మీద కుమ్మరించారు కదా? రూ.10వేల కోట్లు మూసీ నిర్వాసితులకు ఇవ్వటానికి సహకరించరా? వాళ్లకు మంచి కాలనీలు ఏర్పాటు చేసి.. పాఠశాలలు.. జూనియర్.. ఇంజనీరింగ్ కాలేజీలు కట్టిద్దాం. ప్రతి దానికీ అడ్డుపడటం కాదు. నిర్వాసితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి" అంటూ వ్యాఖ్యానించారు. మరి.. దీనికి కేటీఆర్.. హరీశ్.. ఈటల ఎలా రియాక్టు అవుతారో చూడాలి.

## తెలంగాణలో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, కామారెడ్డి, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంపడే అవకాశముందని వెల్లడించింది. 9వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

## ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా హర్యానా ట్రెండ్స్ ఉన్నాయి: శశి థరూర్

మొదటి పేజి తరువాయి

జమ్మూకశ్మీర్ లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ఘన విజయం దిశగా సాగుతోంది. మొత్తం 90 సీట్లకు గాను కూటమి 52 స్థానాల్లో లీడ్ లో ఉండగా... బీజేపీ 27 స్థానాల్లో ముందంజలో ఉంది. హర్యానాలో ఎర్లీ ట్రెండ్స్ కాంగ్రెస్ కు అనుకూలంగా వచ్చినప్పటికీ... ఆ తర్వాత పరిణామాలు ఊహించని విధంగా మారిపోయాయి. బీజేపీ మ్యాజిక్ ఫిగర్ ను దాటి లీడ్ లోకి వచ్చింది. ప్రస్తుతం హర్యానాలో మొత్తం 90 స్థానాలకు గాను 49 స్థానాల్లో బీజేపీ లీడ్ లో ఉండగా... కాంగ్రెస్ 34 స్థానాల్లో ఆధిక్యతను కనపరుస్తోంది. హర్యానాలో బీజేపీ గెలుపు ఖాయమనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత శశి థరూర్ మాట్లాడుతూ... హర్యానాలో బీజేపీ లీడ్ లోకి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. ఇప్పటికిప్పుడే ఎన్నికల ఫలితాలపై ఒక అంచనాకు రావద్దని... వేచిచూద్దామని చెప్పారు. హర్యానా ట్రెండ్స్... మొత్తం ఎగ్జిట్ పోల్స్ వ్యవస్థ సిగ్గుపడేలా ఉన్నాయని తెలిపారు. పూర్తి ఫలితాలు వెలువడేంత వరకు మనం వేచి చూద్దామని అన్నారు. హర్యానా ఫలితాలపై తాము ఎన్నో అంచనాలు పెట్టుకున్నామని... అయితే, తాము ఊహించిన విధంగా లేదనేది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. జమ్మూకశ్మీర్ కన్నా హర్యానాలో ఇండియా బ్లాక్ మెరుగైన స్థితిలో ఉంటుందని భావించామని అన్నారు.ద

## కొవ్వొత్తులకే రూ.23 కోట్లా.. రాష్ట్రం మొత్తం దీపావళి చేశారా?



అమరావతి: ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు బుడమేరు వరదలు అలజడి సృష్టిస్తున్నాయి. వరద సాయంలో చంద్రబాబు సర్కార్ భారీ కుంభకోణానికి తెరలేపిందని వైసీపీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నేతలు వందల కోట్లను వెనకేసుకున్నారని విమర్శిస్తున్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లు ఖర్చు చేసిందని చెబుతున్నారని పేర్కొన్నారు. వరదల పేరు చెప్పి వందల కోట్లు కొట్టేస్తారా? సంపద సృష్టి అంటే ఇదేనా అని ఏపీ సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్నారు. మరీ ఇంత టాలెంటెడ్‌గా ఉన్నారంటే అని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇంతలా ఉమ్మేస్తున్నా మీకు సిగ్గులేదా అని ప్రశ్నించారు. విజయవాడకు వరద కాదు కానీ చంద్రబాబు బ్యాచ్ పండుగ చేసుకుందని వైసీపీ విమర్శించింది. విరాళాల రూపంలో వచ్చిన డబ్బుతో జల్సాలు చేశారని.. ఇష్టానుసారం బిల్లులు రాసుకుని కోట్లు కొట్టేశారని ఆరోపించింది. ఆహార సరఫరాకు రూ.368.18 కోట్లు, మంచి నీటి ప్యాకెట్లకు రూ.26.8కోట్లు, వైద్య సహాయానికి రూ.2.8 కోట్లు, నిత్యవసర వస్తువులకు రూ.61.28కోట్లు, కొవ్వొత్తులకు రూ.23.07కోట్లు ఖర్చు చేసినట్లు టీడీపీ లెక్కలు చెబుతున్నారని మండిపడింది. అసలు కొవ్వొత్తులకే రూ.23 కోట్లు ఖర్చు చేయడమేంటని.. రాష్ట్రం మొత్తం దీపావళి పండుగ ఏమైనా చేశారా? ఏంటి ఈ అరాచకమని చంద్రబాబు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. వరదల్లో 412 డ్రోన్ల ద్వారా పాల ప్యాకెట్లు పంచామని కూటమి ప్రభుత్వం చెబుతోందని.. అసలు విజయవాడలో 412 డ్రోన్లు ఉన్నాయా? అని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ అద్దె డ్రోన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. దాతల విరాళాల్ని జేబులో వేసుకుని బాధితులకు భారీగా ఖర్చు పెట్టినట్లుగా దొంగ లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ వరదసాయం అందకపోవడంతో విజయవాడలోని కలెక్టరేట్ చుట్టూ నిత్యం వేలాది మంది బాధితులు తిరుగుతున్నారని తెలిపారు. అయినా కూటమి నేతలకు ఇదేం బుద్ధి అని.. విరాళాల్ని కూడా వదలరా? అని మండిపడ్డారు.

## బీఆర్ఎస్‌కు కొత్త నాయకత్వం అవసరమా..? కేడర్ అదే కోరుకుంటున్నదా..?

మొదటి పేజి తరువాయి



ఉద్యమపార్టీ నుంచి రాజకీయ పార్టీగా మారిపోయినప్పటికీ ప్రజల నుంచి ఆదరణ మాత్రం కోల్పోలేదు. దాదాపు దశాబ్ద కాలానికి పైగా తెలంగాణ రాష్ట్రంలో ఓ స్థాయిలో పార్టీ ఎదిగిపోయింది. తిరుగులేని శక్తిగా మారింది. మధ్యలో టీఆర్ఎస్‌ను కాస్త బీఆర్ఎస్ పార్టీగా మార్చినప్పటికీ ప్రజలు మద్దతుగా నిలుస్తూ వచ్చారు. అలా.. పదేళ్లపాటు పార్టీని ఆదరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు.. ఏర్పాటు అనంతరం కూడా గులాబీ పార్టీని తమ పార్టీగా భావించి గెలిపించుకున్నారు. రాష్ట్ర ఉద్యమం సందర్భంలో గులాబీ పార్టీ నేతలు ఎన్నిసార్లు రాజీనామాలు చేసి మరోసారి బరిలోకి దిగినా సెంటిమెంటును తెలుపుతూ గెలిపించుకుంటూ వచ్చారు. దాంతో ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓటమిని చూసింది లేదు. అసెంబ్లీ నుంచి మొదలుకొని.. పార్లమెంట్, లోకల్ బాడీ ఎలక్షన్స్ ఎందులో చూసినా గులాబీ జెండాలే రెపరెపలాడాయి. ఇక.. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీనే ఆదరించారు ప్రజలు. దాంతో మొదటి సారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలా ఐదేళ్లపాటు పాలన సాగించగా.. మరోసారి వచ్చిన ఎన్నికల్లోనూ కేసీఆర్‌నే ప్రజలు గెలిపించారు. దాంతో రెండు పర్యాయాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. కేసీఆర్ నాయకత్వంలోని పార్టీ బీఆర్ఎస్ దశాబ్దకాలంపాటు ఎటువంటి ఎదురులేకుండా దూసుకెళ్లింది. పార్టీకి ముందు నుంచీ కేసీఆరే అధ్యక్షుడిగా కొనసాగుతూ వస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంటుగా కేటీఆర్ కొనసాగుతున్నారు. పది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీ పాలైంది. దాంతో అప్పటి నుంచి పార్టీ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి వచ్చింది లేదు. కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఘోర ఓటమిని చవిచూసింది. కనీసం ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. అయినప్పటికీ కనీసం పార్టీ నాయకత్వంతో అధినేత చర్చించిన దాఖలు లేవు. ఓటమికి గల కారణాలను వెతికిందీ లేదు. నాయకత్వంతో సమావేశం అయింది కూడా లేదు. ఇక.. అధినేత పరిస్థితి అలా ఉంటే.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయి కేటీఆర్ వైఖరి మరోలా ఉందని ఆ పార్టీ కేడర్‌లో టాక్. రాష్ట్రంలో కీలక సమయాల్లో ఆయన ఫారిన్ టూర్ వెళ్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కౌశిక్ వివాదం జరిగినప్పుడు ఆయన అందుబాటులో లేరు. అలాగే.. హైడ్రా సమయంలోనూ లేరు. ఈ రెండింటి విషయాల్లోనూ హరీశ్ రావు లీడ్ తీసుకున్నారు. కేటీఆర్ కేవలం ట్విట్టర్ మెస్సేజ్ వరకే పరిమితం అయ్యారు. అటు ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలోనూ బీఆర్ఎస్ లీడర్లు కనిపించలేదు. ఇక మూసీ వివాదం ఇంత పెద్ద స్థాయిలో కొనసాగుతున్నప్పటికీ.. ఇంతవరకు కేసీఆర్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. వీటన్నింటి నేపథ్యంలో కేడర్ తీవ్ర నైరాశ్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌ను వీడి వచ్చేది లేదని.. కేటీఆర్ నుంచి సరైన సమయంలో స్పందన ఉండడం లేదని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నాయకత్వాన్ని మారిస్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని టాక్ నడుస్తోంది. ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను వేరే వాళ్లకి అప్పగిస్తే మరోసారి గులాబీ హవా కొనసాగుతుందని.. లేదంట భవిష్యత్ మరింత అంధకారమే అవుతుందన్న పుకార్లు షికారు చేస్తున్నాయి.

## సీనియర్ నాయకులు గుడివాడ రామ లక్ష్మణ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్08:కొత్తగూడెం పట్టణం రామా టాకీస్ ఏరియాకి చెందిన సీనియర్ నాయకులు గుడివాడ రామ్ లక్ష్మణ్ ఇటీ మరణించారన్న విషయం తెలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర గుడివాడ రామలక్ష్మ స్వగృహానికి వెళ్లి రామలక్షణ్ కుటుంబ సభ్యులను పరమర్శించి, వారికి మనోధైర్యాన్ని కలగజేసి, తమ ప్రగాఢ సంతాపాన్ని , సానుభూతిని తెలియజేశారు. వనమా రాఘవ వెంట కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలుగు అశోక్, నిజాం, ఎస్కే హమీద్, పిల్లి కుమార్, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, నరేందర్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే

### కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 08:గణేష్ టెంపుల్ గల్లీలో హెచ్.డి.ఎఫ్.సి ,ఎస్.బి.ఐ సెంట్రల్ బ్యాంక్, హాస్పిటల్స్ కి వచ్చే వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్క్ చేసి ప్రజలకు,ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వెంటనే అక్కడికి చేరుకొని ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించారు.బ్యాంకు మేనేజర్స్ కి ప్రత్యక్షంగా వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డుపై ఎవరు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.గణేష్ టెంపుల్ గల్లీలో ప్రజలకు ఇబ్బంది కలిగేటట్టు ఎవరైనా వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ అక్టోబర్ 08 (నేటి శుభోదయ): కొత్తగూడెం మున్సిపాలిటీలోని 5వ వార్డు గంగ హుస్సేన్ బస్తి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పద్మ మాతృమూర్తి తలారి కాంతమ్మ, ఫ్యూన్ బస్తికి చెందిన మద్దెల వెంకట్ భార్య మద్దెల కనక లక్ష్మి మృతి చెందగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ వారి మృతి పట్ల సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వనమా రాఘవ వెంట కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలుగు అశోక్, నిజాం, ఎస్కే హమీద్, పిల్లి కుమార్, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, నరేందర్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రై కార్ చైర్మన్ కలిసిన పేట నాయకులు



దమ్మపేట(**నేటి శుభోదయ**): ఆంధ్రప్రదేశ్ నూతన ట్రై కార్ చైర్మన్ గా నియమితులు అయినా బోరగం శ్రీనివాస్ ను వారి స్వగృహం నందు అశ్వారావుపేట టీడీపీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామి ఆధ్వర్యం లో నియోజకవర్గ నాయకులు కలిసి సత్కరించారు ఈ కార్యక్రమం లో నాయకులు దమ్మపేట సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, దమ్మపేట అశ్వారావుపేట మండల అధ్యక్షులు, ఎం డి వలిపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, ములకలపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టి జి మార్క్ ఫెడ్ పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 08: తెలంగాణా రాష్ట్ర మార్క్ ఫెడ్ 30వ పాలకవర్గం సమావేశం హైదరాబాద్ లో నిర్వహించారు. మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ మార్క్ ఫెడ్ భవనంలో జరిగిన





పాలకవర్గం సమావేశంలో డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు ఇతర పాలకవర్గం సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. నూతన ఎండి చైర్మన్ లను సన్మానించిన కొత్వాల ఈ సందర్భంగా కొత్వాల నూతనంగా మేనేజింగ్ డైరెక్టర్ గా భాద్యతలు చేపట్టిన వి. శ్రీనివాసరెడ్డి ని, చైర్మన్ మార గంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లను సన్మానించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

### మార్క్ ఫెడ్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్08:తెలంగాణా రాష్ట్ర మార్క్ ఫెడ్ పాలకవర్గం సభ్యులు రాష్ట్ర వ్యవసాయం, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్ సెక్రటరియేట్ లో టి.జి మార్క్ ఫెడ్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వి. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా తుమ్మలను శాలువా, బొకే లతో సన్మానించారు.

## 5 వ రోజు మహాచండీ అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు హాజరైన సబితాఇంద్రారెడ్డి

## ఓం శ్రీ చండీదేవ్యై నమః

రాజేంద్రనగర్(**నేటి శుభోదయ**): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి, బాబుల్ రెడ్డి నగర్ లో నవదుర్గ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్కురుమ , సీనియర్ నాయకులు






జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ ఆహ్వానం మేరకు దుర్గామాత అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి పూజలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డికి నవదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మేళ వాయిద్యాలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలతో వేద ఆశీర్వదాలు అందచేశారు. సబితా ఇంద్రారెడ్డి వస్తున్నారని తెలిసి పెద్ద సంఖ్యలో మైలాలు తండోపతండాలుగా వచ్చి మా ఊరి ఆడపడుచు వచ్చింది అని తెలుపగా దానికి సమాధానంగా సబిత ఇంద్రారెడ్డి నా పుట్టింటికి వచ్చినట్లుగ ఆనందంగా ఉందని అభివర్ణించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణకు నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై వుండాలనీ, ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారని తెలిపారు. మరియు గతంలో ఇంద్రారెడ్డిని ఆశీర్వదించారు. ఇప్పుడు నన్ను ఆదరించారు రాబోవు రోజుల్లో మా కుమారుడు పి, కార్తీక్ రెడ్డి కి మీరంతా అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. సబిత ఇంద్ర రెడ్డి మాట్లాడుకున్నంతసేపు పెద్ద ఎత్తున మహిళలు సబితమ్మ కి జై కార్తీక్ రెడ్డి జిందాబాద్ నినాదాలతో నవదుర్గ మాత మండపం దగ్గర ఓరెత్తించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి, రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్,మైలర్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షుడు అక్కెం రఘు యాదవ్, బి.రాజేష్ యాదవ్, లయన్ కార్తీక్ ముదిరాజ్, శ్రీ అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, శ్రీ. మైసిరెడ్డి, గంజి రాజు,కొంపల్లి జగదీష్, ఈశ్వరయ్య,సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నవదుర్గ మండప నిర్వాహకులు శ్రీనివాస్ బెల్లంపల్లి, మల్లేష్, శివ, రామకృష్ణ, పండ్ల సాయి రాజ్, కుమార్ బొంబాయి రవి, తిమ్మప్ప, ప్రవీణ్, సన్నీ భాస్కర్, అంజిరెడ్డి,కిషోర్, శ్రీ. సోమ సందీప్, ఎస్,అశోక్ , మహిళా నాయకురాలు.లక్ష్మి ప్రసన్న ఎస్ఎల్ఎఫ్ , శ్రీమతి విజయలక్ష్మి, మహిళలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ఎంపి రఘురాంరెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్08:విద్యానగర్ కాలనిలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ










కార్యక్రమానికి ఎంపి రఘురాం రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పాల్గొని గౌరీ దేవికి బతుకమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పువ్వులను దైవంగా భావించే గొప్ప సంస్కృతి తెలంగాణకు మాత్రమే సాధ్యమని, ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండగ అని, భావితరాలకు మన ఆచార సాంప్రదాయాలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా ఆహుతులతో కలిసి మహిళలకు బహుమతులను అందచేయడం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పూకంటి గోపాల్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, జేవిఎస్ చౌదరి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 08: కిన్నెరసాని ప్రాజెక్ట్ పర్యటనకు విచ్చేసే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కిన్నెరసాని ప్రాజెక్ట్ పార్క్ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పార్క్ నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు






కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో భాగంగా ఆయన పార్క్ నందు పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పర్సనల్ బోటింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పర్యాటకులు భోజనాలు చేయడానికి వీలుగా కోతుల ఇబ్బంది లేకుండా షెడ్లు చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్ ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో తినుబండారాలు, టిఫిన్లు మరియు భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టు పర్యటనకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరేలా వెలగ, మారేడు, కరక్కాయ, అల్లనేరేడు, బంక నక్కేరు, తాండ్ర వంటి మొక్కలను వరుస క్రమంలో నాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెరుక్యులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన ప్రతిపాదనలు వారం రోజుల్లో పంపించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వివేక్ , ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏ ఈ సురేష్, బీట్ ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో హ్యాట్రిక్ సాధించిన బీజేపీ హర్షం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

ఖమ్మం(నేటి శుభోదయ): ఈరోజు వచ్చిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బిజెపి హర్యానాలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా చరిత్రాత్మకమని ఈ హ్యాట్రిక్ విజయంతో బిజెపి చరిత్ర సృష్టించందని, మునుపెన్నడూ లేనివిధంగా హర్యానా ప్రజలు బిజెపికి మద్దతు తెలపడం దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్తేజ నింపిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హర్యానా ప్రజలు చాలా తెలివిగా తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ ఊహలకు గండి కొట్టారని హర్యానా తీర్పును చూపి దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయాలననే కోరికను హర్యానా ప్రజలు తిప్పి కొట్టారు. మోడీ గారి పరిపాలనకు ఓటు హక్కుతో తమ మద్దతు తెలిపారని, రాబోయే ఎన్నికల్లో కూడా బిజెపి మోడీ, అమిత్ షా, నడ్డా, ఆధ్వర్యంలో ఇంకా ముందుకు దూసుకెళు తుందని, దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపి పాలను కోరుకుంటున్నారని దానికి ఈరోజు వచ్చిన హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల రిజల్ట్స్ ను చూస్తే అర్థమవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత చరిత్ర చూసుకున్నట్లయితే హర్యానాలో ఇప్పటివరకు ఏ పార్టీ కూడా మూడోసారి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని,



రైతుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు హర్యానాలో బిజెపికి వ్యతిరేకంగా మారుతాయి అన్న బూచిని చూపి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూసిందని, ప్రజలు తెలివిగా నిర్ణయం తీసుకొని ఓటుతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పారని అన్నారు. అలాగే జమ్మూలో కూడా తనదైన ముద్ర వేయడం చాలా హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హర్యానా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడం అనే విషయం సాధారణం కాదని ఎందుకంటే గత కొంతకాలంగా హర్యానా రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది, రాష్ట్రంలో అశాంతి సృష్టించింది, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారు. మోడీ పరిపాలనకు పట్టం కట్టారు. ఈ యొక్క విజయం దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతుందనీ అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా అధికారం చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. హర్యానాలో మూడోసారి అధికారం ఇచ్చిన ప్రజలకు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ధన్యవాదాలు తెలియజేశారు.

# నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

### మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి
### కరుణగిరిలో రోడ్డు ప్రమాదం
### కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి

ఖమ్మం(**నేటి శుభోదయ**): అరె బాబు ఏమైంది... దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి... ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో)... ముందు అతన్ని కారు ఎక్కించండి.... ఎవరమ్మా అక్కడ (పోలీసు సిబ్బందిని) త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి.... ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్ ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.... తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును



ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహానాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## పద్మ యాదమ్మా పార్థివ దేహానికి నివాళులు-తల్లోజు ఆచారి




తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పద్మ యాదమ్మ మరణించడం జరిగింది. విషయం తెలిసిన జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు ఆచారి విచ్చేసి ఆ కుటుంబానికి ధైర్యం తెలిపి,పూల మాల వేసి నివాళ్లు, అర్పించడం జరిగింది.కార్యక్రమంలో బీజేపీ నాయకులు శానామోని పాండు, బక్కి కుమార్, రవి గౌడ్, నిలకంఠ పాండు, పద్మ అనిల్ ముదిరాజ్,వెంకటేష్, పద్మ, పోతుగంటి మహేష్,గణేష్, శ్రీశైలం,పుట్ట నాగరాజు, బొల్లా బాలయ్య, శ్రీను, పాల్గొన్నారు.

## దుర్గా భవాని ఉత్సవ కమిటి వెంకటేశ్వర నగర్, 48 డివిజాన్ లొ మహా చండీ యాగం






ఖమ్మం(**నేటి శుభోదయ**): ఖమ్మం-వెంకటేశ్వరనగర్, పద్మావతి నగర్, మరియు పరిసర ప్రాంత భక్తజనులందరికి మా మనస్సుమాంజలులు, గతంలో మీరు ఇచ్చిన సహాయ సహకారములతో జై దుర్గాభవాని నవరాత్రులు, ఆధ్యాత్మిక కార్యక్రమములు ద్వితీయ వార్షికోత్సవము ఆరవ రోజు మహా చండీయాగం ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ చండీయాగంలో తోట గోవిందమ్మ రామారావు దంపతులు పోరండ్ల లింగయ్య సుజాత దంపతులు సూరపల్లి సాంబశివరావు శైలజ దంపతులు ఎలమందల శ్రీనివాసు ప్రసన్న దంపతులు ఈరోజు ఈ మహా చండీ యాగం లో ఈ ఐదుగురు దంపతులకు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ ఈ సంవత్సరము కూడా మన ప్రాంతంలో దుర్గాభవాని అమ్మవారి నవరాత్రులు 48వ డివిజన్ కార్పొరేటర్ అత్యంత వైభవంగా జరుగుతున్నాయని మొన్న డివిజన్లో వరదలు వచ్చిన సందర్భంగా డివిజన్లో ఉన్న ప్రజలు చాలా బాధపడ్డారని భవిష్యత్తులో అలాంటి వరదలు రాకుండా ప్రజలను దగ్గరుండి కాపాడాలని ఆ అమ్మవారిని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అని తెలియజేసినారు కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల గిరి చిట్టిపోలు వీరభద్రం పిట్టల ప్రసాద్ ఎలమంద శ్రీనివాస్ కుమ్మరి కుంట్ల గిరి తాతం సంపత్ సూరపల్లి శివరామ కృష్ణ వరండ్ల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విలీన మండలాల ప్రజలను అన్నీ విధాలుగా ఆదుకోవాలి


### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కోరిన శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి,విజయ్ బాస్కర్



వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ)అక్టోబర్ 8:-విలీన మండలాల ప్రజలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం 10,000/-రూపాయలు అందని కుటుంబాలకు, అందించాలని,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిసి విజ్ఞప్తి చేశామని,రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,తెలుగు యువత అధ్యక్షులు విజయ్ బాస్కర్,తెలియజేశారు.మంగళవారం, ప్రెస్ నోట్,విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,అల్లూరి సీతా రామరాజు,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిసి పోలవరం విలీన మండలాల ప్రజలకు మొన్నటి వర్షాల కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు రూ.10,000 ఆర్థిక సాయం మరియు జీవన భృతి రూ 4800/- ప్రభుత్వం అందించిన విషయం తెలిసినదే.కొన్నివరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆసాయం అందకపోవడంతో ఆకుటుంబాలకు కూడా వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ కి వివరించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పలు సమస్యలపై కలెక్టర్ కి నివేదికలు అందించారు.దీనికిగాను కలెక్టర్ దినేష్ కుమార్,సానుకూలంగా స్పందించారని మీడియాకు న్యూస్ విడుదల చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

### పెద్దపల్లి అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి ముత్తారం(నేటి శుభోదయ): మండలంలోని పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,ప్రజావాణి, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులు, ప్రజా పాలన కింద హైదరాబాద్ నుంచి వచ్చే దరఖాస్తులు ప్రాధాన్యత కల్పిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 10 తర్వాత ఏపీలో భారీ వర్షాలు!...

### మూడు తుపాన్లు ఏర్పడే అవకాశం..
### ముప్పు పొంచి ఉండొచ్చు అంటున్న..వాతావరణ శాఖ...
### అరేబియాలో 1, బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ నిపుణులు
### కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా
### ఆదివారం పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీకి అమరావతి వాతావరణ కేంద్రం కీలక వర్ష సూచన చేసింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఈ ప్రభావంతో రాగల 3 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని అప్రమత్తం చేసింది. మరోవైపు ఈ నెలలో అరేబియా సముద్రంలో 1, బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ తుపాన్ల ప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక .....

ఖమ్మం(**నేటి శుభోదయ**): అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా 12వ మహాసభ హవేలీలోని నాగార్జున ఫంక్షన్ హాల్ లో జరిగింది .ఈ మహాసభలో సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు,గా మెరుగు రమణ, బండి పద్మ, ఎన్నికయ్యారు .వీరితో పాటు ఉపాధ్యక్షులుగా మాచర్ల భారతి, బుగ్గవీట్టి సరళ, షేక్ మెహరున్నీసా బేగం గార్లు ,సహాయ కార్యదర్శులుగా పయ్యావుల ప్రభావతి పి.నాగసులోచన గార్లు ఆఫీస్ బేరర్స్ గా శీలం కరుణ, జొన్నలగడ్డ సునీత, పెంద్యాల సుమతి, బెల్లం లక్ష్మి, గుడిమెట్ల రజిత, కత్తుల అమరావతి, ఎన్నికైనారు ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి గారు హాజరై కమిటీ ఎన్నిక చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మెరుగు రమణ,బండి పద్మ గార్లు ఈరోజు ఖమ్మం సుందరయ్య భవన్లో కమిటీ సభ్యులతో పాటు ఈ క్రింది తీర్మానాలను విడుదల చేశారు. మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హింస, అరికట్టాలి. పసివయసు నుంచి పండు ముసలి వరకు మహిళల మీద ప్రతిరోజు అత్యాచారాలు జరుగుతున్నాయని వీటికి మూలం మద్యం ,డ్రగ్స్ ,సెక్స్ సాహిత్యం, సినిమాలు, పబ్బులు వీటిని ప్రభుత్వం నిషేధించాలని మహిళలకు రక్షణ కల్పించాలని హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ వెంటనే



అమలు చేయాలి .దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించలేదని మోడీ ప్రభుత్వం చట్టం చేశామని చెబుతున్న అమలుకు నోచుకోవడం లేదని వెంటనే మహిళా సాధికారతకు పార్లమెంటులో 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది అమలు చేయాలని 12వ మహాసభ డిమాండ్ చేసింది. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి. బిజెపి అధికారంలోకి వచ్చాక డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సాధారణ ప్రజల మీద నిత్యవసర వస్తువుల రేట్లు అన్ని పెంచి భారం మోపిందని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు 130 డాలర్ల నుండి 70 డాలర్లకు తగ్గినా,డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించడం లేదని వీటి ధరల పెరుగుదల వల్ల సాధారణ ప్రజలు నిత్యవసర వస్తువులను కొని తినలేక అనేక కుటుంబాలు అర్ధాకలితో ,మహిళలు రక్తహీనత తోటి బాధపడుతున్నారని పెరుగుతున్న ధరలను నియంత్రించాలని 12వ మహాసభ తీర్మానం ఆమోదించింది. ఎన్నికలకు ముందు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహాసభ మరో తీర్మానంలో పేర్కొన్నది.ఈ మహాసభలు అత్యంత ఉత్సాహపూరితంగా 250 మంది ప్రతినిధులతో జరిగింది ప్రారంభానికి ముందు సంఘం సీనియర్ నాయకురాలు ఏలూరు జయమ్మ గారు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘంలో పనిచేసి అమరులైన వారికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మహాసభను ప్రారంభించి కమిటీ ఎన్నిక వరకు దిగ్విజయంగా మహాసభను నిర్వహించారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా ప్రణాళికలు రూపొందించాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### గ్రామ అభివృద్ధి ప్రణాళికలను క్రమ మార్గం ప్రకారం అమలు చేయాలి
### గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా (నేటి శుభోదయ): సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ




శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఈటిసి హసన్పర్తి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై శిక్షణ అందించడం జరిగిందని, దీనిని ఉపయోగించుకుంటూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామాభివృద్ధి కృషి చేయాలని అన్నారు.ప్రస్తుతం గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేయాల్సిన పనులు గుర్తించాలని, వివిధ శాఖల ద్వారా మన గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించి ఆమోదింప చేసుకోవాలని, ఆమోదించిన గ్రామ అభివృద్ధి ప్రణాళికలను ఈ గ్రామ పంచాయతీ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ అభివృద్ధి ప్రణాళికలు క్రమంగా అమలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ అభివృద్ధి పురోగతిని ప్రతి నెల రివ్యూ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈ.టి.సి కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, ఎంపీడీవోలు ,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉధంపూర్ ఈస్ట్‌లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి రణబీర్ సింగ్ పఠానియా



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఉధంపూర్ తూర్పు స్థానంలో భారతీయ జనతా పార్టీకి చెందిన రణబీర్ సింగ్ పఠానియా 2,283 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆయనకు 32,528 మొత్తం ఓట్లు పోల్ అయ్యాయి. 30,245 ఓట్లు సాధించిన స్వతంత్ర అభ్యర్థి పవన్ ఖజురియా రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా తనను గెలిపించిన ఉధంపూర్ ఈస్ట్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బతుకమ్మ వేడుకల

### సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించిన సింగరేణి యాజమాన్యం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్08:కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేం రాజు ఫ్యామిలీ అండ్ బతుకమ్మ వేడుకల సందర్భంగా కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహిస్తున్న ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే అండ్ బతుకమ్మ వేడుకలు కొత్తగూడెం ఏరియా (ప్రగతివనం) రుద్రంపూర్ నందు జరుగునని గెలుపొందిన వారికి బహుమతులను ఈ వేడుకలలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో బోణీ కొట్టిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ..



### నజీర్ అహ్మద్ గెలుపు

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): గురేజ్ అసెంబ్లీ స్థానం నుంచి నజీర్ అహ్మద్ ఖాన్ గెలుపొందారు. 1,132 ఓట్ల తేడాతో నజీర్ విజయం సాధించారు. జమ్ముకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జె కే న్ సి ) అభ్యర్థి నజీర్ అహ్మద్ ఖాన్ నాలుగోసారి అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో గురేజ్ సెక్టార్‌లో పట్టు సాధించేందుకు భారతీయ జనతా పార్టీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది.

## ఏపీ లో 12 యేళ్ల తర్వాత మారనున్న ఇంటర్ సిలబస్..

### వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియెట్ సిలబస్ మారనుంది.వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమలు చేసేందుకు ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. వర్తమాన ప్రమాణాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేయాలని అధికారులు నిర్ణయించారు. జాతీయ స్థాయి సిలబస్ అమలుకు అనుగుణంగా మార్పులు చేపట్టే దిశగా అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీలను నియమించనున్నారు. పాఠశాల విద్యా బోధనలో మార్పులపై అధ్యయనం కోసం విద్యాశాఖ అధికారులు ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. అదే విధంగా వివిధ రాష్ట్రాల్లో ఇంటర్ సిలబస్ అమలు తీరుపై ప్రత్యేక కమిటీలు అధ్యయనం చేస్తున్నాయి. వాస్తవానికి ఇంటర్ సిలబస్‌పై అధ్యయనం చేసి మార్పులు తేవాలని గత ప్రభుత్వం హయాంలోనే నిర్ణయించినప్పటికీ.. ఈ విద్యా సంవత్సరంలో అధ్యయనం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.దాదాపు 12 యేళ్లుగా పాత సిలబస్సే కొనసాగుతోంది. దీనిని 2011-12 విద్యాసంవత్సరంలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో ఎన్ఈపీ, వర్తమాన అంశాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను సవరించి, దానిని 2025 -26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత 2026 -27 విద్యా సంవత్సరంలో ఇంటర్ రెండో ఏడాది సిలబస్‌ను మార్చనున్నారు. ఇంటర్ విద్యా మండలి కమిషనర్, కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కృతికా శుక్లా ఇంటర్ విద్యలో పలు మారపులు తీసుకొచ్చారు.

## ఏపీలో ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చే సంస్థల కోసం దరఖాస్తుల ఆహ్వానం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో 5,050 మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ ఇచ్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగల సంస్థల నుంచి దరఖాస్తులను కోరుతోంది. ఈ దరఖాస్తు చేసుకునే సంస్థలు కనీసం రెండు డీఎస్సీ నోటిఫికేషన్లకు కోచింగ్ ఇచ్చి ఉండాలని పేర్కొంది. కనీసం ఆ సంస్థ నుంచి 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించి ఉండాలని స్పష్టం చేసింది.

## బాల కనకదుర్గమ్మ ఆలయం వద్ద నేడు 9 లక్షల రూపాయల



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): తూగో జిల్లా... నల్లజర్ల మండలం పోతవరం లో దేవీ నవరాత్రుల సందర్భంగా బాల కనకదుర్గమ్మ ఆలయం వద్ద నేడు 9 లక్షల రూపాయల నగదు కరెన్సీ తో అలంకరణ చేశారు... అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు..

# నేడు ఈ జిల్లాల్లో వర్షాలు




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలోని పలు ప్రాంతాల్లో మంగళవారం వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మన్యం, అల్లూరి, ఉభయ గోదావరి, కృష్ణా, ఏలూరు, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, నంద్యాల, కర్నూలు, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, పల్నాడు, కోనసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## పోలవరం ప్రాజెక్టుకు రూ.2,800 కోట్లు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,800 కోట్ల నిధులు విడుదల చేసింది. ఏ పద్దు కింద ఈ నగదు మొత్తాన్ని విడుదల చేసిందో స్పష్టమైన సమాచారం లేదు. పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కింద రూ.800 కోట్లు, అడ్వాన్సుగా పనులు చేపట్టేందుకు రూ.2000 కోట్లు ఇచ్చినట్లు ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు.

## రేపు దేశవ్యాప్తంగా డాక్టర్ల నిరాహార దీక్ష




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనపై బెంగాల్‌లో డాక్టర్ల నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నిరసనలకు సంఘీభావంగా అక్టోబరు 9న దేశవ్యాప్తంగా నిరాహార దీక్ష చేపడుతామని ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) ప్రకటించింది. ఫైమా సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో పని వాతావరణం మెరుగుపడాలనేది వారి డిమాండ్ అని తెలిపారు.

## రైటర్ బస్తి పెద్దమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోనేరు సత్యనారాయణ (చిన్ని)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ): (నేటి శుభోదయ): అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రైటర్ బస్తీలోని పెద్దమ్మ తల్లి గుడిలో దుర్గదేవి అమ్మవారి నవరాత్రులు ఆరవ రోజున శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ పరమేష్ ,గుడి కమిటీ సభ్యులు ధార రమేష్ , అయిత ప్రకాష్ , పల్లపోతు వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఒక పక్షి ప్రాణం, ఒక తరానికి వెలుగుతో సమానం...

### 100 గ్రాముల మాంసం కోసం ఒక అందమైన పక్షి ప్రాణం తీస్తే జరిగే నష్టం.



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): తొలకరి జల్లుల సమయంలో తడిచిన చెట్టుకి పట్టిన చెదలు, పొడుచుకొని తిని చెట్టు చనిపోకుండ కాపడుతుంది, ఒక ఋతువులో సుమారుగా 500 వందల చెట్టులు కాపాడుతుంది..వర్షానికి పచ్చ బడిన పచ్చికలో పురుగులు పొడుచుకొని తిని, పచ్చిక బైళ్ళు పెరిగేలా చేస్తుంది.. ఆకు పురుగులు, పూత పురుగులు లేకుండా చేస్తుంది..కుంటలపై పురుగులు తిని, అక్కడ వేసే మలం ద్వారా భూమికి బలాన్ని ఇస్తుంది.. పాము కదలికలు పసిగడుతూ మిగిలిన ప్రాణులు, జంతువులను కాపాడుతుంది..పంటపై చీడ పీడలు తిని పంటలకు మేలు చేస్తుంది...అడవిలో వాతావరణం మార్పులు పసిగట్టి మిగతా ప్రాణులను ప్రమాద బారిన పడకుండ మేల్కొలుపుతుంది..విసర్జన ద్వారా విత్తనాలు విస్తరించి సరికొత్త మొక్కలు మొలవడానికి కారణం అవుతుంది..చిన్న పండ్లు, గింజలు నోట కరచుకొని, వదిలేస్తు, మరొక చిన్న ప్రాణులకు ఆకలి తీరుటకు కారణం అవుతుంది..ఒక పక్షి ప్రాణం, ఒక తరానికి వెలుగుతో సమానం...

### కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో

## సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): సీఎం అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రి సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చలు జరిపారు. ఈ భేటీలో ఎంపీలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలి

### – పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(నేటి శుభోదయ): మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని




రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు.మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 3 ఎకరాలు, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం భవనాల నిర్మాణాలకు 2 ఎకరాల 21 గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్%డ%బీ అతిధి గృహం నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30 గుంటలు, అడవి సోమనిపల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువను సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్, ఈఈ ఆర్%డ%బీ భావ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### రామగుండంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి, అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ): రామగుండం నగరంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ ఉన్న చివరి పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలోని 3వ డివిజన్ జంగాలపల్లి లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం నగరంలో మొత్తం 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టగా, 570 ఇళ్ళు పూర్తి చేసి పెయింటింగ్ జరుగుతుందని, 56 ఇండ్లు ప్లాస్టింగ్ దశలో ఉన్నాయని, 34 ఇండ్లలో ఇటుకల నిర్మాణం జరుగుతుందని అధికారులు వివరించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం సంబంధించి పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని, పనుల వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని అన్నారు.అనంతరం రామగుండంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్దరణ కింద మంజూరు చేసిన పనులను వివిధ ప్రాతిపదికను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### తక్షణ ఆర్థిక చేయూతగా 5 వేలు రూపాయలు నగదు చెక్కు ప్రధానం.


### రిటైర్డ్ హోంగార్డునకు ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్.



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): శ్రీకాకుళం జిల్లా ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆకాంక్షించారు. జిల్లా హోంగార్డు విభాగము నందు విధులు నిర్వర్తిస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు ఎస్.తారకేశ్వరరావును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించి,జ్ఞాపిక అందించి ప్రశంసాపత్రం ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో తక్షణ ఆర్థిక చేయూతగా 5 వేలు రూపాయలు నగదు చెక్కును తారకేశ్వర రావునకు జిల్లా ఎస్పీ అందజేసారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ళు హోంగార్డుగా విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేయడం,సుధీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు అంకిత భావంతో నిర్వర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఎటువంటి సహాయం, అవసరం ఉన్న పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యక్తిగత పరమైన ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా కలిసి తెలపాలని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారం సిహెచ్ గోపీనాథ్, ఆర్ఎస్ఐ రమణ, కార్యాలయ సిబ్బంది,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఏఐఎఫ్ బీ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సన్నీ






పెద్దపల్లి జిల్లా (నేటి శుభోదయ): ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా పెద్దపల్లికి చెందిన బొంకూరి సురేందర్ సన్నీని నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా, రానున్న రోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేయాలని సన్నీకి సూచించారు. తన నియామకానికి సహకరించిన సురేందర్ రెడ్డికి సన్నీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో ఏ ఐ ఎఫ్ బీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా పని చేస్తానని సన్నీ తెలిపారు.


## భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హోప్ఫీల్డ్, జెఫ్ ఈ.హింటన్ కు ఈ పురస్కారం అందుకోనున్నారు స్టాక్ హోమ్లో ఉన్న కరోలిన్ స్కా ఇన్స్టిట్యూట్ లోని నోబెల్ బృందం భౌతికశాస్త్రం లో సేవలకు గానూ ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది (2023) ఈ పురస్కారం ముగ్గురిని వరించింది.

## ఏపీలో త్వరలో సాగునీటి సంఘాల ఎన్నికలు

### నీటి సంఘాల ఎన్నికల కోసం మొదలైన ప్రక్రియ



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): సాగునీటి సంఘాల ఎన్నికలు, నోటిఫికేషన్, నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాజరైన ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమిషనర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలు. గత ఐదేళ్ల పాలనలో సాగు నీటి వ్యవస్థలకు సరైన కేటాయింపులులేక నిర్వీర్యమైన సాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలు: మంత్రి నిమ్మల రామానాయుడు సాగునీటి సంస్థల రద్దు అంటే రైతులు లేని వ్యవసాయం లాంటిదే - మంత్రి సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు సాగునీటి సంఘాలకు ఎన్నికలు: మంత్రి నిమ్మల రామానాయుడు

## ఆర్జీ -3 జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



పెద్దపల్లి జిల్లా (నేటి శుభోదయ): బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.ఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు, శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల పదవ తేదీన సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో



నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శుభోదయ
బుధవారం - 09 - అక్టోబర్ - 2024

# విశాఖపట్నం విమ్స్ లో ఖరీదైన వైద్యం ఉచితం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన బాధితులకు విశాఖపట్నంలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో అత్యంత ఖరీదైన ఇంజెక్షన్లను ఉచితంగా అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్ బాధితులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఖరీదైన ఈ ఇంజెక్షన్ల (టెనెక్ట్ ప్లస్ )ను ఉచితంగానే సరఫరా చేస్తోంది. ఈ ఇంజెక్షన్ ధర రూ.40 వేల నుంచి రూ.50 వేలు మధ్యలో ఉంటుందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు తెలిపారు.

## ఏపీలో మొత్తం 3,396 మద్యం దుకాణాలకు 20,310 దరఖాస్తులు..



### రూ.406 కోట్ల ఆదాయం

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఏపీలో మద్యం దుకాణాలకు దరఖాస్తుల ప్రక్రియ రేపటితో ముగియనుంది. మొత్తం 3,396 దుకాణాలకు గాను నిన్న రాత్రి వరకు 20,310 దరఖాస్తులు అందాయి.అత్యధికంగా విజయనగరంలో1,689 దరఖాస్తులొచ్చాయి.రూ.2 లక్షల నాన్ రీఫండబుల్ రుసుముతో పభుత్వానికి రూ. 406.20 కోట్ల ఆదాయం లభించింది. రాష్ట్రంలో నేడు, రేపు భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## ఏపీలో ప్రభుత్వానికి వైన్ డీలర్ల విజ్ఞప్తి




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో కూటమి ప్రభుత్వానికి ఏపీ వైన్ డీలర్ల సంఘం కీలక విజ్ఞప్తి చేసింది. నూతన మద్యం పాలసీ లోని నిబంధనను 21(5) మార్చాలని కోరింది.హైవేలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు పాఠశాలల నుంచి మద్యం షాపులు ఉండాల్సిన నిర్దేశిత దూరాన్ని కాలినడక ఆధారంగా కొలిచే విధానాన్ని తొలగించడాన్ని ఆక్షేపించింది. ఒకే లైనులో కొలత వేయాలన్న నిబంధన షాపుల ఏర్పాటుకు అవాంతరంగా మారుతుందని పేర్కొంది.

## దళారులను నమ్మి మోసపోవద్దు: మంత్రి అచ్చెన్నాయుడు



### ఎవరైనా దరఖాస్తులు చేసుకోవచ్చు

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో మద్యం దుకాణాలకు ఎవరైనా, ఎక్కడి నుంచైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యం విధానంపై రాజీపడే పడే ప్రసక్తే లేదని మంత్రి తెలిపారు. వ్యాపారులు,ఆశావాహులు ఎవరైనా స్వేచ్ఛగా మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కావున దళారులను నమ్మి ఎవరు కూడా మోసపోవద్దన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలంలో ఉద్దాన రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను పలాస ఎమ్మెల్యే గౌతుశిరీష సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని అన్నారు. అలాగే నేటి యువత అందరూ క్రీడా నైపుణ్యాలు అందరిలో పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న చౌదరి, అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకకు ఎక్కువ ధర వసూలు చేస్తే చర్యలు

### మంత్రి కొల్లు రవీంద్ర

### పర్మిషన్ లేని అక్రమ ఇసుక ర్యాంప్ల నుంచి ఇసుక రవాణా చేసి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవు



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఏపీ ప్రజలు కోరుకున్నట్లుగా ఈ నెల 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించిన 184 రీచ్లలో ఇసుకఅందుబాటులోకి తెస్తున్నట్లు గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ వసూలు చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.


## ఏపీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు 75% హాజరు తప్పనిసరి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో ఇంటర్మీడియట్ విద్యార్థుల హాజరుపై స్పష్టతనిస్తూ బోర్డు కార్యదర్శి కృతికాశుక్లా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి,రెండో ఏడాది చదివే రెగ్యులర్ విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. 75% కంటే తక్కువ ఉంటే అపరాధ రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. '60-65% ఉంటే రూ.2వేలు, 65-70% ఉంటే రూ.1,500, 70-75% ఉంటే రూ.1,000 అపరాధ రుసుము చెల్లించాలి.

## శివశక్తి సేవాసమితి (ఆర్ హెచ్ కాలనీ, ఆధ్వర్యంలో

### శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవములు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం జిల్లా గాజువాక పెద్ద గంట్యాడ మండలం నిర్వహించారు,ప్రత్యేక ఆహ్వానితులుగా 61 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు మరియు యాత, శెట్టిబలిజ ,గౌడ, ఈడిగ, శ్రీ సైన సహకులాల సంక్షేమ సంఘం పారిశ్రామిక ప్రాంతం (గాజువాక) సీనియర్ వైస్ చైర్మన్ దుంగ దేవన్ రాజు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ మహాలక్ష్మి అవతారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉత్సవ కమిటీ సభ్యు గౌరవ ప్రథమగా సన్మానించారు, అదేవిధంగా దెబ్బపాలెం గ్రామంలో 9 అమ్మవారు దేవాలయాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు కమిటీ సభ్యులు చేయించారు, దుంగ దేవనరాజు మాట్లాడుతూ.. తల్లి దీవెనలు అందరిపై ఉండాలని ఆయురారోగ్య





అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆధ్యాత్మిక సనాతన ధర్మాన్ని పాటిస్తూ.. ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో అన్య మతాలను గౌరవిస్తూ.. సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం అని భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వం అని తెలిపారు, ఈ సందర్భంగా ఉత్సవ కమిటీని అభినందించారు,ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పోలవరపు రమణబాబు, హరిప్రకాష్ , లోకేష్ , గోపాల్ , సింహాద్రి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పదిలం - ఎంపీ శ్రీభరత్

### సీఎం చంద్రబాబు నాయుడు గారితో కలిసి కేంద్ర ఉక్కు మంత్రి ని కలిసిన విశాఖపట్నం ఎంపీ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు కోసం అన్ని రకాలుగా కేంద్రం ఆదుకుంటుంది. డిసెంబర్ లో రైల్వే జోన్ ఏర్పాటు - ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** విశాఖ లో మల్టీ లెవెల్ కారిడార్ త్వరలో ప్రారంభిస్తాం - ఎంపీ శ్రీభరత్ సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు వారి నేతృత్వంలో, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ , కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ కుమారస్వామి వారిని కలిసి విశాఖ ఉక్కు కర్మాగార భవిష్యత్తు పై కీలక చర్చలు జరిపారు. కేంద్రం నుండి పూర్తి మద్దతు లభించిందని, అన్ని రకాలుగా స్టీల్ ప్లాంట్ భవిష్యత్తును రక్షించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ తెలిపారు.

**డిసెంబర్‌లో రైల్వే జోన్ ఏర్పాటు**

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ వారు, కేంద్ర రైల్వే మంత్రితో జరిగిన సమావేశంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని, అలాగే విశాఖపట్నం-అమరావతి మధ్య కొత్త రైల్వే లైన్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని స్పష్టమైన హామీ లభించిందని ప్రకటించారు.

**మల్టీ లెవెల్ కారిడార్ త్వరలో ప్రారంభం**

విశాఖపట్నంలో మెట్రో ప్రాజెక్టు మరియు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ కారిడార్ పై చర్చలు జరిపి, వీటిని త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర రోడ్డు మరియు భవనాల శాఖా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ వారు హామీ ఇచ్చారని ఎంపీ శ్రీభరత్ వారు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు నగరంలోని కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది**

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరింత ప్రగతిని సాధించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖపట్నం సమృద్ధిగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రతి ప్రయత్నం చేయడం కోసం, కేంద్ర ప్రభుత్వంతో కొనసాగుతున్న ఈ చర్చలను కొనసాగిస్తామనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పులు చేర్పులు తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, మరియు ఉక్కు పరిశ్రమలో ఉద్యోగ భద్రతను మెరుగుపరచడం కోసం కృషి చేస్తామని శ్రీభరత్ తెలిపారు..

# అభ్యంతరకర పోస్టింగ్ పై నగర ఏసిపి కి ఫిర్యాదు

### తక్షణ చర్యలు తీసుకోండి: టియుడబ్ల్యూజె (ఐజేయు)



ఖమ్మం**(నేటి శుభోదయ):** అభ్యంతరకర పోస్టింగ్లు పెడుతూ మా యూనియన్ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న గుద్దేటి రమేష్ అనే వ్యక్తిపై చట్టారీత్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ అధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏసిపి రమణమూర్తికి ఫిర్యాదు చేశారు . 60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన జర్నలిస్టు సంఘంగా ఉన్న టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రభుత్వ గుర్తింపు పొందిందని ఇటీవల స్వయం ప్రకటిత ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఉన్న గుద్దేటి రమేష్ మా యూనియన్ పైన, మా యూనియన్ నేతలపైనా ,స్థంభాద్రి హౌజింగ్ సొసైటీ బాధ్యులపైనా సోషల్ మీడియా గ్రూపుల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలను దూషించడం మా కర్తవ్యాలను ప్రశ్నించడం వంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని కనకు సంబంధం లేని అనవసర విషయాలపై జోక్యం చేసుకుంటూ తన పోస్టింగ్లో బెదిదింపులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బడితెపూల చేస్తాం దిష్టిబొమ్మను తగలబెడతాం, చావుడప్పును మ్రోగిస్తామంటూ హెచ్చరించడంతో పాటు మూరు?లు, దుష్టులు అంటూ వ్యక్తిగత నిందారోపణలకు పాల్పడ్డారని తిలిపారు. సహనం పాటించే కొద్ది మరింతగా రెచ్చిపోయి మా యూనియన్ అంతర్గత విషయాలను కూడా ప్రస్తావిస్తూ యూనియన్కు నష్టం చేయడంతో పాటు యూనియన్ నేతల ప్రతిష్టను దిగజార్చేవిధంగా వ్యవహరిస్తున్నారని వ్యక్తులను టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పర్యాదును స్వీకరించిన ఏసిపి రమణమూర్తి తగు చర్యలు తీసుకుంటామని ఐజెయు నేతలకు హామీ నిచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎ ఖదీర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు వైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శివానంద, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, నాయకులు , జనార్ధనాచారి, వేణుగోపాల్, సాగర్, నాగేంద్రరెడ్డి, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో "పల్లె పండగ" వారోత్సవాలకు ప్రణాళిక సిద్ధం


### రూ.29 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ పరిధిలో 322 పనులకు ప్రతిపాదనలు వీసీలో రాష్ట్ర డిప్యూటీ సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్టణం జిల్లాలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు "పల్లె పండగ" వారోత్సవాలను ప్రణాళికాయుతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రూ.29.04 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. లేబర్ బడ్జెట్ కూడా రూపొందించుకున్నామని దాని ప్రకారం పనులను చేపడతామని వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న పల్లె పండగ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపట్టదలచుకున్న పనుల గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రామ సభల్లో గుర్తించిన పనులను నోటిఫై చేశామని, ఆ మేరకు గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులను గుర్తించామని చెప్పారు. రూ.24.09 కోట్లతో చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.21.09 కోట్ల బడ్జెట్ అంచనాలను ఆన్ లైన్లో అప్ లోడ్ చేశామని మిగిలిన వివరాలను త్వరితగతిన నివేదిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని స్థాయిల అధికారులకు పల్లె పండగ కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించామని, అందరినీ సంసిద్ధం చేశామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం సంక్రాంతి నాటికి అన్ని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పనుల నిర్వహణకు సంబంధించి అవసరమైన మడిసరుకును, పరికరాలను సమకూర్చుకుంటున్నామని వివరించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుకను పక్క జిల్లాల నుంచి తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాకు తూర్పుగోదావరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలో 27 అదనపు రీచ్ లు కేటాయించారని డిప్యూటీ సీఎంకు వివరించారు. వీసీలో జిల్లా కలెక్టర్ తో పాటు జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి కమిటీకి రూ. 5116 ల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్







పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**(నేటి శుభోదయ):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నెలకొలిపిన దుర్గాదేవి కమిటీకి సోమవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు విరాళం అందించారు. రూ5116/- విరాళం ను కమిటీ సభ్యులకు ఆమె అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. ఓసీపీ-1 లోని దుర్గ దేవి ఆలయంలో పూజలలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.పూజారులు సౌమిత్రి కృష్ణమా చార్యులు,మునిగోటి.రాజేష్ లు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఉడుత శంకర్, స్థానిక నాయకులు కొప్పుల రవీందర్ రావు, సందేవేన కుమార్, ధర్ముల. సాయి,జక్కుల చందన్,జక్కుల మహేష్,దాసరి సుమన్,కొండు వేణు,సింగరవేని రవి, ముదుసు వంశీ,మని ఆర్టిస్ట్, చెల్కల ఆదిత్య, ధర్ముల అరవింద్,ఉడుత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను అదుపులోకి తీస్కొని

### వారి వద్దనుండి , 50 కేజీస్ గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం జిల్లా గాజువాక దువ్వాడ 08-10-2024 న ఉదయం 05:00 గంటల సమయంలో , దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి, రాజీవనగర్ లో గల ఒక ఇంటిలో గంజాయి నిల్వచేసినట్లు టాస్క్ ఫోర్స్ మరియు దువ్వాడ పోలీస్ స్టేషన్ , పోలీస్ స్టేషన్ వారికి రాబడిన నమ్మదగిన సమాచారం మేరకు, దువ్వాడ పోలీస్ వారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది , సదరు ఇంటిపై దాడి చేసి 07 నిందితులను ఒక మైనర్ బాలికను అదుపులోకి తీస్కొని, వారి వద్దనుండి , 50 కేజీస్ గంజాయి, 01 ఆటో , 03 మోటార్ సైకిల్స్ మరియు 06 సెల్ ఫోన్లు స్వాదిన పర్చుకుని, 07 నిందుతులను రిమాండ్ కి, మైనర్ బాలికను హెూమ్ కి తరలించదమైంది. నిందితులలో 02 ఆడవారు ఒరిస్సా చెందినవారు, 02 నిందితులు ఏ స్ ర్ జిల్లా, 03 నిందితులు అనకాపల్లి జిల్లాకి , ఒకరు ఈస్ట్ గోదావరి , రాజా ఓమ్మఅంగీ చెందిన వారుగా గుర్తించారు .

## విజయనగర్ కాలనీ లో ఏడో రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలు




ఖమ్మం, **(నేటి శుభోదయ):** నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఏడో రోజు వేపకాయల బతుకమ్మలను అత్యంత వైభవంగా నిర్వహించారు . మహిళలు సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి నూనెలో కాల్చి గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను రకరకాల పువ్వులతో ఏడు వరుసల్లో పేర్చుకొని వచ్చి మహిళలందరూ ఒకే రకమైన చీరలు ధరించి ఆటపాటలతో కోలాటాల నృత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకున్నాయి . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు .

# శారదా పీఠం పై రాష్ట్రపతికి తెలుగు శక్తి ఫిర్యాదు

- భూముల కేటాయింపు పై విచారణ సిబిఐ జరిపించాలని విజ్ఞప్తి
- రాష్ట్రపతి భవన్ లో ఫిర్యాదు లేఖ అందజేత
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఢిల్లీలో భేటీ అయిన బి.వి.రామ్
- శారదా పీఠానికి భీమిలిలో కేటాయించిన 15 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలి
- ఆ భూమిని విశాఖ లోని పాత్రికేయులకు అందజేయాలని బి.వి.రామ్ విజ్ఞప్తి



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఢిల్లీ : అనధికార శారదా పీఠానికి అక్రమంగా భూముల కేటాయింపు అంశం పై సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన మంగళవారం రాష్ట్రపతి భవన్ లో ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం, తెలంగాణలో గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూ అనధికార శారదా పీఠానికి వివిధ ప్రాంతాల్లో అక్రమంగా భూములు కేటాయించిన విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. శారదా పీఠం హిందూ ధార్మిక సంస్థల నుంచి ఎటువంటి గుర్తింపు పొంద లేదన్నారు. అయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి భీమిలిలో 15 ఎకరాల భూమిని, కె.చంద్రశేఖరరావు హైదరాబాదులోనూ విలువైన భూములను కేటాయించారన్నారు. అంతేకాకుండా తిరుమల తిరుపతి కొండల పై కూడా టీటీడీ అభ్యంతరాలు వ్యక్తం చేసినా అప్పటి వైసిపి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే సిబిఐ ద్వారా శారదా పీఠం అక్రమాల పై విచారణ జరిపించి.. తద్వారా హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిజాయతీగా పనిచేస్తున్న సంస్థలను రక్షించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశామన్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా ఢిల్లీలో వినతిపత్రాన్ని అందజేశామని.. శారదా పీఠానికి భీమిలిలో కేటాయించిన 15 ఎకరాల భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ భీమేష్, జి.వీరభద్రరావు, సునీల్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుశక్తి
B.V.RAM
President

SUBJECT: CBI inquiry over illegal allocation of lands to unauthorized Sharada Peetham



I request CBI inquiry over illegal allocation of lands to unauthorized Sharada Peetham and protect organizations which genuinely work for protection of Hinduism in the country.

Regards,
Yours Sincerely,
For Telugu Shakti,
(B.V.Ram)
President





## పోలీస్ స్టేషన్‌లోనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఎస్ఐ



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): లంచం కేసులో మేడ్చల్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ మధు సూదన్ రావును పట్టుకున్న ఏసీబీ అధికారులు రూ. 50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీకి పట్టుబడ్డ ఏఎస్ఐ బలవంతపు చర్య తీసుకోకుండా ఉండటానికి ఫిర్యాదుదారు నుంచి లంచం డిమాండ్ చేసిన్నట్లు వెల్లడించిన అధికారులు.

## ఏపీలో 2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం సీఎం చంద్రబాబు





విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఏపీలో నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి- నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. "రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027లోగా బుల్లెట్ రైలుపనులు ప్రారంభం కావొచ్చు. ఐటీ లిటరసీ,డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం డేటా సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని కోరాం. క్లౌడ్ ఉన్న నాలెడ్జ్ ను పూర్తిగా వినియోగించుకుంటాం" అని సీఎం చంద్రబాబు వివరించారు

## దుర్గామాత కమిటీ నిర్వాహకులతో సమావేశం...

ప్రశాంత వాతావరణంలో పండగ ఉత్సవాలు జరుపుకోవాలి...

మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ :బి రాజు గౌడ్



పెద్దపల్లి, మంథని(నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా మంథని రక్షక భటుల నిలయంలోమంగళవారం రోజున సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు గౌడ్, ఎస్ఐ డి.రమేష్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని దుర్గామాత, బతుకమ్మల నిమజ్జనం... దసరాను పండగను పురస్కరించుకుని దుర్గామాత కమిటీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు దసరా పండుగను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని దుర్గామాత నిమజ్జనంలో ఎవరూ కూడా డీజేలు పెట్టకూడదని, సూచించారు . అనుమతి లేకుండా డీజేలు పెట్టినట్లయితే వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటున్నామని సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూప్ లలో ఇతర వ్యక్తులను కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా మతపరమైన పోస్టులు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినట్లయితే వారి పై కూడా చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా అనుమానితులు గ్రామాలలో కనిపించినట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారాన్ని తెలియజేయాలని లేదా 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలియపరచాలని కోరారు. ఈ సమావేశం లోసర్కిల్ ఇన్స్పెక్టర్ బీ రాజు గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ డి. రమేష్, పోలీస్ సిబ్బంది తో పాటు కొట్టె రమేష్ , పెరుగు సతీష్, ఆకుల రాజు. కిరణ్ భవాని స్వాములు పాల్గొన్నారు.




## బతుకమ్మ గ్రౌండ్ ఏర్పాటు



ముత్తారం మండల ప్రతినిది(నేటి శుభోదయ): ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఆడపడుచులకు బతుకమ్మ ఆట కొరకు గ్రౌండ్ సరిగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్నీ ఎంపీడీఓ సురేష్ కు తెలియచేయగా సానుకూలంగా స్పందించి వెంటనే మొరం పోపించి గ్రౌండ్ ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ప్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,ఓడేడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి,బోయిని రాజనర్సు,మారేడుగొండ రాజయ్య,రత్న నాగరాజు,ఇరిగేషి రవీందర్ రావు, మహమ్మద్ హుస్సేన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సప్పిడి నవ్యకు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు

భరోసా కల్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంకటేష్



తలకొండపల్లి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట్ గ్రామానికి చెందిన సప్పిడి నవ్యకు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు సప్పిడి నవ్యను తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్,నవ్యను ఘనంగా సత్కరించి, నేనున్నానని భరోసా కల్పించడం జరిగింది. నవ్య తల్లిదండ్రులకు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, హుస్సేన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మయ్య చిత్రపటానికి నివాళ్లు.....

బూడిద గణేష్..

-మంథని లింగయ్య..



మంథని, పెద్దపల్లి(నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లస్పూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికుడు తులిసేగారి సమ్మయ్య అకాల మరణం చెందాగా మంగళవారం రోజున అయన చిత్రపటానికి పూల్ వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, అయన వెంట దళిత ప్రజా సంఘం నాయకులు మంథని లింగయ్య తదితరులు ఉన్నారు.

## కొత్తగా వృద్ధాప్యం పెన్షన్ పెట్టుకోవాలనుకున్న వారందరూ

ఈ క్రింద డాక్యు మెంట్లను రెడీ చేసుకోవాలి...



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): 1: ఫోన్ నెంబర్ లింక్ అయినా ఆధార్, ఆధార్ అప్డేట్ హిస్టరీ... 2: రేషన్ కార్డు... 3: కరెంట్ బిల్లు...4: ఇన్కమ్ సర్టిఫికెట్ 5: %ఝుర్వ% సర్టిఫికేట్

కొత్తగా వితంతువు పెన్షన్ పెట్టుకోవాలనుకున్నవారందరూ ఈ క్రింద డాక్యుమెంట్లను రెడీ చేసుకోవాలి...

1: ఫోన్ నెంబర్ లింక్ అయినా ఆధార్ ,ఆధార్ అప్డేట్ హిస్టరీ ... 2: రేషన్ కార్డు... 3: కరెంట్ బిల్లు... 4: ఇన్కమ్ సర్టిఫికెట్ 5: క్యాస్ట్ సర్టిఫికేట్.. 6: భర్త యొక్క డెత్ సర్టిఫికెట్...

## సమస్యలు విన్నవించాం

### విలీన మండలాల్లో పర్యటిస్తానని హామీ ఇచ్చారు

### జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ



వి.ఆర్.పురం ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్ 8:-విలీన మండలాల సమస్యలు విన్నవించాం,సమస్యల పరిస్కారం కోసం,పర్యటిస్తానని హామీ ఇచ్చారని జనసేనపార్టీ మండల అధ్యక్షులు సాయికృష్ణ,తెలిపారు. మంగళవారం,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,జనసేన పార్టీ నాయకులు కలవడం జరిగింది.ఈసందర్భంగా జనసేనపార్టీ మండలఅద్యక్షులు ములకాలసాయికృష్ణ,మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వంకోల్పోతున్న, గ్రామాల నిర్వాసితులు సమస్యలను,ప్రతి సంవత్సరం వచ్చే వరదలు గురించి,వరద నష్టపరిహారం అందని వరదభాదితులు గురించి మండలంలోని వివిధ సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకుపోవడం జరిందని ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీనాయకుల ఆధ్వర్యంలో సంఘ సేవకురాలు వీరవెంకట సత్యనారాయణమ్మను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, కండువావేసి,జనసేన పార్టీలోనికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.ముంపు మండలాలైన వి.ఆర్.పురం,చింతూరు, కూనవరం, ఎటపాక,మండలాల్లో వారం రోజుల్లో పర్యటిస్తానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారని,జనసేన పార్టీ అద్యక్షులు ములకాల సాయికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, వివిధమండలాలఅధ్యక్షులు,సీనియర్ నాయకులు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ సంబురాలు-ఫ్యామిలీ డే వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 08:సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మంగళవారం ప్రకాశం స్టేడియం నందు అత్యంత వైభవంగా సింగరేణి బతుకమ్మ మరియు ఫ్యామిలీ డే సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి సేవా సమితి సభ్యులు,మహిళలు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డైరక్టర్ (ఈఅండ్ఎం) అండ్ (ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్,డి.హరిణి సత్యనారాయణ రావు , జి .సునితా వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మ తో పూర్తవుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా కూడా అన్ని ఏరియాలలో తెలంగాణ నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం ని ప్రతిబింబించేలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి ఈ బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 30 మందికి ప్రోత్యహక బహుమతులు దానితో పాటు 13 సేవా సెంటర్లలో ఉత్తమ బతుకమ్మలుగా ఎంపిక చేసిన వాటికి కూడా ప్రథమ , ద్వితీయ మరియు తృతీయ బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం(ఏ ఐ టి యు సి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్ వి రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐ ఎన్ టి యు సి) జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సి ఎం ఓ ఎ ఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి,జిఎం (సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు, డిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(ఈ ఐ అండ్ ఎం) రాజీవ్ కుమార్, పర్సనల్ మేనేజర్ లు ముకుంద సత్యనారాయణ, ప్రకాశ రావు, , ఏసిఎంఓ సునీలా, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, నాగేశ్వర రావు, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, సేవా సెక్రటరీ కే.సుజాత, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## హర్యానాలో బిజెపి హైట్రిక్ విజయం

శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి తిరుమణి రవి గౌడ్



తలకొండపల్లి(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ హర్యానాలో బిజెపి పార్టీ హైట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. హర్యానాలో బిజెపి సుపరిపాలన, సంక్షేమానికి వరుసగా, మూడవసారి పట్టం కట్టిన ప్రజలందరికీ తలకొండపల్లి మండల బిజెపి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. జమ్మూ కాశ్మీర్లో సీట్ల శాతం భారీగా పెరిగింది. వచ్చే సాధారణ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని,సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని భవిష్యత్తులో ఆ పార్టీకి మనుగడ లేదని తెలిపారు.

## జావా నుండి సరికొత్త టూ వీలర్ వాహనం




ఖమ్మం(నేటి శుభోదయ): స్థానిక మమతా రోడ్డు నందు జికే ఆటోమోటివ్స్ లొ జావా నుండి కొత్త వాహనం 42 ఎఫ్ జె ప్రారంభించారు దీనికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ వరంగల్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఈ వెకిల్ పట్ల యువకులు చాలా ఆసక్తి చూపెడుతున్నారని వీళ్ళ ద్వారా మరిన్ని కొత్త మోడల్స్ రావాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఇలాంటి షో రూములను ఇతర జిల్లాలకు కూడా వ్యాపింప చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్టీఓ వి వెంకట రమణ పాల్గొన్నారు

## బాబూ.. వరద సంక్షోభం నుంచి సంపద సృష్టించుకున్నారా



కాకినాడ: విజయవాడ వరదలతో కూటమి అసలు స్వరూపం బయటపడిందన్నారు మాజీ మంత్రి కురసాల కన్నబాబు. సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంతో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినట్టు చెప్పుకొచ్చారు. దాతల నుండి వచ్చిన సాయాన్ని హారతి కర్పూరం చేశారని ఆరోపించారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. వరదలను చంద్రబాబు పండుగ చేసుకున్నారు. సంక్షోభం నుండి సంపద సృష్టించినట్లు ఉంది. సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. కూటమి అసలు స్వరూపం ఏమిటో బయట పడింది. ప్రజలు ఏమనుకుంటారో అని సిగ్గులేకుండా ప్రభుత్వం ఉంది. వినాయక చవితి, దసరా చందాలు వసూలు చేసినట్లు చంద్రబాబు వరదలకు సహాయం వసూలు చేశాడు. రూ.368 కోట్లతో ఎంత మందికి భోజనాలు పెట్టారు. కృష్ణా, గోదావరి వరదలకే చంద్రబాబు హడావిడి చేశాడు. కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు రూ.28 కోట్లు ఖర్చు చేశారా?. డ్రోన్లకు రూ.2కోట్లు ఖర్చు చేశారంట. చంద్రబాబు సర్కార్‌కు వరదొచ్చినా.. కరువొచ్చినా పండుగే. ఇది మంచి ప్రభుత్వం అని చెబుతున్న కూటమి నేతలు చెబుతున్నారు. వరద లెక్కలకు తేడా చూడమని ప్రజలను కోరుతున్నాం. నష్టపోయిన లక్షలాది ఎకరాల్లో పంటలకు ఎన్యూమరేషన్ జరగలేదు. ఇన్ని లెక్కలు వేసుకుంటున్న మీకు ప్రజలు ఏ లెక్క వేస్తారో అర్థం కావడం లేదా ఎన్నో సంస్థలు.. స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు సాయం చేశాయి. వైఎస్సార్‌సీపీ కూడా ముందుకు వచ్చి వరద సాయం అందించింది. దాతల నుంచి వచ్చిన వరద సాయాన్ని హారతి కర్పూరం చేశారు. ఇప్పటికీ విజయవాడలో సాయం అందలేదని వరద బాధితులు ఆందోళనలు చేస్తున్నారు. వరద నష్టం కోసం మేయర్ అడిగితే విజయవాడ అధికారులు ఎందుకు నిరాకరించారు. ఇంత దుర్మార్గంగా ఖర్చు చేశామని లెక్కలు ఎలా రాస్తారు. రేపు ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రజలు మన గురించి ఎలా ఆలోచిస్తారు అని చంద్రబాబుకు ధ్యాసే లేదు' అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

## చరిత్రలో తొలిసారి..న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో దుర్గా పూజ..!



న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో దుర్గా మాత్ర విగ్రహాలు కొలువుదీరాయి. న్యూయార్క్ నగరంలో ఉండే ఎన్ఆర్ఐలు ఈ దుర్గాపూజకు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఇదివరకటి మాదిరిగా వీడియో చాట్‌ల ద్వారా పూజలు జరుపుకోవాల్సిన పనిలేదు. ఈ దుర్గామాత విగ్రహాలను యూఎస్ఏ బెంగాలి క్లబ్ ఏర్పాటు చేసింది. ప్రారంభ పూజ అక్టోబర్ 5,6 తేదీల్లో ఘనంగా జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలను పలువురు నెటిజన్లు "న్యూయార్క్ నగరం నడిబొడ్డున భారతీయ సంస్కృతి" అనే క్యాప్షన్‌తో సోషల్‌మీడియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. అలాగే రుచికా జైన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అందుకు సంబంధించిన ఓ వీడియోని కూడా షేర్ చేసింది. అందులో రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాల గురించి వివరించింది. దశమి పూజతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ చారిత్రాత్మక ఘటన సిందూర్ ఖేలా టైమ్స్ స్క్వేర్ వద్ద కూడా చోటుచేసుకుంది. ఈ పండుగ ఆచారం ఐక్యత ఆవశక్యత గూర్చి చాటిచెబుతోంది. ఇలా ఈ నవరాత్రులను యునైటెడ్ కింగ్‌డమ్, లండన్, లీసెస్టర్?, బర్మింగ్‌హామ్ వంటి నగరాల్లో భారత సంతతి విదేశీయులు ఎంతో ఉత్సహాంగా జరపుకుంటున్నారు. ఆ వేడుకల్లో వివిధ సాంస్కృతిక బృందాలు ఈవెంట్‌లు, గర్బా పార్టీలు నిర్వహిస్తున్నాయి. నిజానికి ఈ చారిత్రాత్మక ఘటనలు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి ఒక గొప్ప అవకాశంగా ఉపయోగపడతాయి. అలాగే ఆస్ట్రేలియాలో కూడా భారతీయులంతా ఒకచోట చేరి ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం విశేషం.ు

## తెలంగాణలో కులగణన విధివిధానాలపై కసరత్తు



**హైదరాబాద్, :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు , సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో ,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక , బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## అక్రమంగా నిలవ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత...

### టాస్క్ ఫోర్స్ పోలీసులు,...



పెద్దపల్లి(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టుపక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు పిడిఎఫ్ బియ్యాన్ని కొనుగోలు చేసి బైరి లక్ష్మణ్ ఇంటి వద్ద కిరాణా షాప్ లో అట్టి పీడియస్ బియ్యన్ని నిలువ ఉంచిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ రాజేష్, సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా సుమారు 18 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం పర్చుకోవడం జరిగింది.మిగతా విచారణ కొరకు పెద్దపల్లి రక్షక భటుల నిలయం లో అప్పగించారు.

# పారిశుధ్య కార్మికుల బతుకులు మార్చలేరా




'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్లు నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుం టున్నారు. ఈ అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి రోజు స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3 శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మాత్రం మార్చలేకపో పోతున్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తల మీద చల్లుకుంటే సరిపోదు. వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికుల చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశ పెట్టి వారు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. వారి వేతనాలు పెంచి గౌరవం, భరోసా, భద్రత కల్పించి వారి బతుకుల్లో వెలుగు నింపాలి. సఫాయి కార్మికులు యాచకులు కాదు. వారి వెల కట్టలేని శ్రమ శక్తిని గుర్తించి న్యాయం చేయాలి.

# సుప్రీంకోర్టు ఆగ్రహం



తాము మూడేళ్ల క్రితం స్పష్టంగా ఆదేశించినా– దేశంలోని పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబరు 19లోగా తగు చర్యలు తీసుకోవాలని, ఇదే తాము ఇస్తున్న చివరి అవకాశమని ఘాటుగా హెచ్చరించింది. దేశంలోని పేదల పట్ల, వలస కార్మికుల సంక్షేమం పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ స్థాయిలో స్పందించటం అభినందనీయం. తనకు తానుగా అన్నార్తులకు అండగా నిలవకపోగా, సుప్రీం చెప్పిన తరువాత కూడా ఇన్నేళ్లూ పట్టించుకోని మోడీ ప్రభుత్వం తీరు ఆక్షేపణీయం. "దేశంలో ఏ ఒక్కరూ పస్తులతో పడుకున్నా మన స్వాతంత్ర్యానికి సంపూర్ణత లేదన్నట్టే!" అన్నారు మహాత్మా గాంధీ. ఆ మాట ప్రకారం చూస్తే%%% ఆడంబరంగా అమృతోత్సవం జరుపుకొన్న 75 ఏళ్ల స్వరాజ్య పాలన తరువాత కూడా మనం ఇంకా సంపూర్ణత సాధించలేదు. దేశంలో రోజూ 19 కోట్ల మంది ప్రజలు ఖాళీ కడుపుతో పడుకుంటున్నారని జాతీయ ఆరోగ్య సర్వే నివేదించింది. అన్ని తరగతుల ప్రజలూ నిత్యావసరాల కోసం నానా ఇక్కట్లూ పడుతున్న పరిస్థితి రోజురోజుకీ పెరుగుతోంది. రెక్కాడితేనే కాని డొక్కాడని కోట్లాదిమంది శ్రామికుల జీవనం మరింత దుర్భరంగా మారింది. 2020 నాటి కోవిడ్ కాలం ఈ దుర్భర దృశ్యాన్ని దేశానికి కళ్లకు కట్టినట్టు చూపించింది. రోజువారీ పని ఒక్కసారిగా ఆగిపోతే– వలస కార్మికులు ఆ మరుసటి రోజుకే కడుపు నింపుకోవడం కనాకష్టమైన దుస్థితిని దృశ్యమానం చేసింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకొని, దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదని, తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు చేసి, బియ్యం వగైరా దినుసులు అందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇది జరిగి మూడేళ్లు పూర్తయినా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. పైగా తమ పాలనలో దేశం బ్రహ్మాండంగా వెలిగిపోతున్నట్టు, ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమించి, అందరూ ధనికులైపోతున్నట్టు గొప్పలు వల్లించింది. అంతర్జాతీయ ఆకలి సూచిలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందనిబీ పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా పరిస్థితి అథమంగా ఉందని నివేదికలు వెల్లడిస్తే, అవన్నీ తప్పుడు లెక్కలని అధికార బిజెపి నాయకులు ఖండించటానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజల దైనందిన సమస్యలను గాలికొదిలేసి, ఉద్వేగ ఉద్రేక రాజకీయాలతో దేశాన్ని ఊగించటానికి ప్రధాని మోడీ సహా కాషాయ నేతలు తెగించారు. వాస్తవాలతో సంబంధం లేని ఉద్వేగాలూ, ఉన్మాదాలూ ఏ సమస్యనూ పరిష్కరించలేవు. పైగా పరిస్థితిని జటిలం చేస్తాయి. మోడీ హయాంలో జరిగిందిదే! ప్రపంచంలో 82 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతుంటే – అందులో 20 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నారు. రోజూ పస్తులతో పడుకుంటున్న అన్నార్తుల్లో 24 శాతం మంది మనవాళ్లే! ఆకలి, పోషకాహార లేమి కారణంగా రోజూ 4500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఇలాంటి దుస్థితి నుంచి గట్టెక్కించటానికి యుపిఎ – 1 ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటివి ఎంతోకొంత దోహదపడ్డాయి. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నిధులు తగ్గించి ఈ చట్టాలను నిర్వీర్యం చేశారు. అంబానీ – అదానీ వంటి కార్పొరేట్లను అత్యంత సంపన్నులుగా మార్చే పథకాలూ విధానాలు చేపట్టి, సాధారణ ప్రజల అభివృద్ధిని గాలికొదిలేశారు. ఈ నయాఉదారవాద ఆర్థిక విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగుల నిజవేతనాలు భారీగా తగ్గిపోగా, నిత్యావసరాల ధరలు ఆకాశానికి ఎగసాయి. ఎగుమతి– దిగుమతి విధానంలోనూ కార్పొరేటు అనుకూల నమూనానే పాటించటం వల్ల వంటనూనె తదితర నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపోయాయి. నువ్వులు, వేరుశనగ కాయలు, ఆయిల్ పామ్ గెలల ధరలు దారుణంగా తగ్గిపోయాయి. ఇటు రైతులకు నష్టం, అటు వినియోగదారులకు కష్టం కలిగించే కేంద్రం అంబాదానీ విధానం దేశానికి ప్రమాదకరం. సుప్రీంకోర్టు చీవాట్లు తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం తన విధివిధానాలను, ప్రాధాన్యాలను ప్రజానుకూలంగా మార్చుకోవాలి. తక్షణమే వలస కార్మికులకు, పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించి, కేరళ తరహాలో పూర్తిస్థాయి నిత్యావసర వస్తువులను ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా అందజేయాలి.

# దుర్గాపూజను శక్తిమంతంగా మార్చిన క్రెడిట్ ఆ సమరయోధుడికే దక్కుతుంది..!



కోల్‌కతాలో దుర్గాపూజ వేడుకలు ఎంత ఆర్భాటంగా ఘనంగా జరుగుతాయో తెలిసిందే. అంతేగాదు అక్కడ చేసే దుర్గా వేడుకలు యునెస్కో గుర్తింపును కూడా అందుకున్నాయి. అంతలా చరిత్రలో పేరుగాంచడానికి కారణం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ చంద్రబోస్. ఆయన విశాల దృక్పథం సరొకొత్త పూజా ఆవిష్కరణకు నాంది పలికింది. దేశభక్తిని పెంపొందించే వేదికలా.. బహింరంగంగా అంతా కలిసి చేసుకునే వేడుకగా మలిచారు. అలా కోల్‌కతాలో ఈ వేడుకలు బహిరంగంగా పెద్ద కోలాహలంగా జరగడం ప్రారంభమయ్యింది. సామాన్యుడు కూడా ఈ పండుగలో పాలుపంచుకోవాలనే సంకల్పం నెరవేరేలా మార్పులు తీసుకొచ్చారు. నవరాత్రుల సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కోల్‌కతాలో జరిగే దుర్గాపూజ వేడుకను ఎలా మార్చారు..? అంతలా గుర్తింపు వచ్చేందుకు కారణమైనవి ఏంటి?..తదితరాల గురించి సవివరంగా చూద్దామా..!. పశ్చిమ బెంగాల్‌లో ఈ వేడుకలు మొదట్లో జమిందార్లు నిర్వహించేవారు. ఆ తర్వాత 1610లో బరిషాకు చెందిన సవర్ణ చౌదరి కుటుంబం చేసే వేడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలన్నీ ఘనంగా నిర్వహించినప్పటికీ ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ప్రభావితం చేయలేకపోయాయి. అయితే నేతాజీ స్వాతం?త్ర్యం కోసం రకరకాల ప్రణాళికతో ముందుకు పోతున్న ఆయనకు ఈ వేడుక ఎంతాగానో ఆకర్షించింది. ఈ వేడుకును అందర్ని కలుపుకునే నిర్వహించి దీంతో స్వాతంత్ర సమరయోధులను సంఘాన్ని ఏర్పరుచుకుంటే ఎలా ఉంటుందనే ఆలోచన పుట్టింది. ఆ క్రమంలో నేతాజి 'సర్బోజోనిన్' అనే పేరుతో 10 రోజుల వేడుకలు నిర్వహించారు. ఆయనే ఆ కమిటీ అధ్యక్షుడిగా ఉండి ఈ పండుగ జయప్రదమయ్యేలా ముందుండి నడిపించారు. ఇక్కడ సర్బోజోనిన్ అంటే సమాజంలోని అందరి పండుగ అని అర్థం. బెంగాల్ వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంలా అంగరంగ వైభవంగా ఈ వేడుకలు ఇప్పటికి కొనసాగడం విశేషం.



### ఖైదీలు పూజించే హక్కు..

1920లో బోస్ మాండలే జైలులో ఉన్నప్పుడు తన రాజకీయ గురువు బసంతీ దేవికి దుర్గాపూజ గురించి వివరిస్తూ లేఖ రాశారు. ప్రతి ఏడాది ఒకసారి వచ్చే ఈ నవరాత్రుల పండుగలో జైలులో ఉన్న తన బిడ్డల సందర్శించి వారి బాధలను తొలగిస్తుంది. అందువల్ల తాము కూడా పూజించుకునే హక్కు ఉందంటూ ఓ నినాదం లేవనెత్తారు నేతాజీ. ఆ కాలంలో క్రిస్మస్ వంటి పండుగలకు ప్రభుత్వం తరుపున రూ. 1200 గ్రాంట్ వచ్చేది. అలానే మాకు కూడా కావలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ వంతుగా రూ. 140లు, ప్రభుత్వం తరుపు నుంచి రూ. 660లు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. అయితే దీన్ని ఖైదీల జీతం నుంచే మినహించమని బ్రిటిష్ అధికారులు ఆదేశించడం నచ్చక నేతాజీ బర్మాలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం పంపారు. అయితే అది కూడా తిరస్కరింపబడింది. దీంతో ఆయన ఖైదీలకూ కూడా తమ మతపరమైన ఆచారాలను నిర్వహించుకునే హక్కు ఉందంటూ నిరాహార దీక్ష ప్రారంభించారు. అలాగే సరస్వతి పూజకు అదనంగా రూ. 60 ఇవ్వాలిన డిమాండ్ చేశారు. ఈ ఘటన దావనంలా వ్యాప్తి చెందడంతో బ్రిటిష్ ప్రభుత్వం దిగి వచ్చి ఖైదీలు ఒక్కొక్కరికి పూజ నిమిత్తం రూ. 30 మంజూరు చేసింది. ఇది తక్కువ మొత్తమే అయినా ఖైదీల హక్కులను హైలెట్ చేసింది.

### పూజా సంప్రదాయంలో మార్పులు..

ఎచ్చల విగ్రహ సంప్రదాయంలో దుర్గా దేవత ఆరాధన తీసుకొచ్చారు. అంటే ఒకే పైకప్పుకింద పూజించటం అని చెప్పొచ్చు. దుర్గమ్మ ఆమె పిల్లలు అంతా ఒకే వేదికపై పూజలు చేసుకునేలా చేయడం. అలాగే విగ్రహా తయారీ సంప్రదాయ పద్ధతిలో కూడా మార్పులు తీసుకొచ్చారు. దుర్గమ్మ ఆమె పిల్లిలిద్దర్ని వేర్వేరు ఫ్రేమ్‌లలో తయారు చేయమని కళాకారులను కోరారు. దీని వల్ల సమయం ఆదా కావడమే గాక, ఏకకాలంలో వివిధ విగ్రహాలు రూపుదిద్దుకునే వెసులబాటు ఏర్పడింది. ఈ పండుగతో చిన్నా చితక పనులు చేసుకునే వారందర్నీ ఒకతాటిపైకి తీసుకొచ్చి మనమంతా ఒక్కటే అని చాటిచెప్పేలా ఈ పూజలో అందరూ భాగమయ్యేలా చేశారు. అట్టడుగు, ధనిక వర్గం అనేది దేవుడి సమక్షంలో ఉండదనే గొప్ప విషయాన్ని నేతాజీ ఆనాడే ప్రజల్లోకి బలంగా వెళ్లేలా చేసి, ఆ సంప్రదాయం నేటికీ కొనసాగేలా చేశారు. యావత్తు ప్రపంచం కోల్‌కతా దుర్గా పూజ సంపద్రాయానికి ఫిదా అయ్యి నమస్కరించేలా చేశారు.


# సౌతాఫ్రికాకు ఊహించని షాకిచ్చిన ఐర్లాండ్



స్టిర్లింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సౌతాఫ్రికాను చిత్తు చేసిన ఐర్లాండ్ సౌతాఫ్రికాతో మూడో వన్డేల్లో ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. సఫారీ జట్టును 69 పరుగుల తేడాతో చిత్తు చేసింది. వన్డేల్లో సౌతాఫ్రికాపై ఐరిష్ టీమ్‌కు ఇది రెండో గెలుపు కావడం విశేషం. కాగా యూఏఈ వేదికగా ఐర్లాండ్- సౌతాఫ్రికా మధ్య అబుదాబి వేదికగా పరిమిత ఓవర్ల సిరీస్ జరిగింది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇరుజట్లు చెరో విజయంతో 1-1తో ట్రోఫీని పంచుకున్నాయి. ఇక మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి రెండింటిలో సౌతాఫ్రికా వరుసగా 139, 174 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ క్రమంలో సోమవారం నాటి మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని ప్రొటీస్ జట్టుకు ఐర్లాండ్ ఊహించని షాకిచ్చింది.

### పాల్ స్టిర్లింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఐర్లాండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో బల్బిర్నీ 45 పరుగులతో రాణించగా.. కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ 88 రన్స్‌తో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. వన్‌డౌన్ బ్యాటర్ కర్టిస్ కాంఫర్(34) ఫర్వాలేదనిపించగా.. ఆ తర్వాతి స్థానంలో వచ్చిన హ్యారీ టెక్టార్ 60 పరుగులు చేశాడు. ఇక వికెట్ కీపర్ లోర్కాన్ టకర్ 26 పరుగులు చేయగా.. లోయర్ ఆర్డర్ సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమైంది. ఈ క్రమంలో నిర్ణీత 50 ఓవర్లలో ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది.



లక్ష్య ఛేదనకు దిగిన సౌతాఫ్రికాకు ఆది నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. ఐరిష్ బౌలర్ల దెబ్బకు టాపార్డర్ కుదేలైంది.

### జేసన్ స్మిత్ పోరాటం వృథా

ఓపెనర్లు రియాన్ రెకెల్టన్(4), రీజా హెండ్రిక్స్(1), వన్‌డౌన్ బ్యాటర్ రాసీ వాన్ డెర్ డసెన్(3) పూర్తిగా విఫలమయ్యారు. మిగతా వాళ్లలో కైలీ వెరెన్నె 38, ట్రిస్టన్ స్టబ్స్ 20 పరుగులు చేయగా.. ఆరోస్థానంలో వచ్చిన జేసన్ స్మిత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 93 బంతుల్లో 91 పరుగులతో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ఐరిష్ బౌలర్ల ధాటికి మిగతా వాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంతో స్మిత్ ఇన్నింగ్స్ వృథాగా పోయింది. 46.1 ఓవర్లలో 215 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ విజయం ఖరారైంది. 69 పరుగుల తేడాతో ప్రొటీస్ జట్టుపై గెలుపొందింది. ఐర్లాండ్ బౌలర్లలో గ్రాహం హ్యూమ్, క్రెయిగ్ యంగ్ మూడేసి వికెట్లు పడగొట్టగా.. మార్క్ అడేర్ రెండు, ఫియాన్ హ్యాండ్, మాథ్యూ హంఫ్రేస్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక ఈ మూడో వన్డేకు ముందే... సిరీస్ కోల్పోయినా సౌతాఫ్రికా ఆధిక్యాన్ని ఐర్లాండ్ 2-1కు తగ్గించగలిగింది. ఐరిష్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# అప్పటి వరకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ చేయడు.. చిన్ననాటి కోచ్ కీలక ప్రకటన



రోహిత్ శర్మ సారథ్యంలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత, రోహిత్ శర్మ టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే సమయంలో, ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఈసారి కూడా ఫైనల్ ఆడేందుకు టీం ఇండియా పెద్ద పోటీదారుగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత రోహిత్ శర్మ వన్డే, టెస్ట్ నుంచి రిటైర్ కావచ్చునని సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే, అతని చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ కీలక స్టేట్మెంట్ ఇచ్చాడు.

### రోహిత్ శర్మపై దినేష్ లాడ్ కీలక ప్రకటన..

రోహిత్ శర్మ రిటైర్మెంట్ పుకార్లను దినేష్ లాడ్ తోసిపుచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోహిత్ రిటైర్మెంట్‌పై దినేష్ లాడ్ మాట్లాడుతూ, 'రోహిత్ శర్మ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తాడని నేను చెప్పడం లేదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ టెస్టుల నుంచి తప్పుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వన్డే క్రికెట్‌కు తనను తాను పూర్తిగా ఫిట్‌గా ఉంచుకోవాలనే కోరిక కూడా దీనికి కారణం కావొచ్చు. అయితే, రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచకప్ ఆడతాడని నేను హామీ ఇస్తున్నాను. రోహిత్ ఆడుతున్న క్రికెట్ అద్భుతం' అంటూ చెప్పుకొచ్చాడు.

### రోహిత్ 2027 వన్డే ప్రపంచకప్ ఆడతాడా?

గతేడాది రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. టోర్నీలో టీమిండియా వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచింది. అయితే, టైటిల్‌కు ఒక విజయం దూరంలో నిలిచింది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ 11 మ్యాచ్‌ల్లో 54.27 సగటుతో 597 పరుగులు చేశాడు. అదే సమయంలో, %ాణ×% ప్రపంచ కప్ తదుపరి ఎడిషన్ 3 ఏళ్ల తర్వాత అంటే 2027లో ఆడాల్సి ఉంది. దీని ప్రకారం వచ్చే ప్రపంచకప్ నాటికి రోహిత్‌కి 39 ఏళ్లు నిండుతాయి. టోర్నమెంట్ సెప్టెంబర్, నవంబర్ మధ్య మాత్రమే ఆడితే, అతని వయస్సు 40 సంవత్సరాలు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ 2027 ప్రపంచకప్ ఆడాలంటే ఫిట్‌నెస్‌పై చాలా శ్రమించాల్సి ఉంటుంది. 2023 ఫైనల్‌లో ఓటమి గురించి దినేష్ లాడ్ మాట్లాడుతూ, 'రోహిత్ ఫైనల్‌లో ఓటమి తర్వాత ఉద్వేగానికి లోనయ్యాడు. కానీ, అతను తన దేశం కోసం ఆడాలని ఎల్లప్పుడూ కోరుకుంటాడు. భవిష్యత్తులో కూడా అతను దేశం కోసం ఆడాలి. ఆ రోజు పక్కన పెడితే, రోహిత్ శర్మకు మొదటి నుంచి ఆత్మవిశ్వాసం ఉంటుంది. ప్రపంచకప్ మొత్తంలో రోహిత్ సానుకూలతతో బ్యాటింగ్ చేయడం మీరు చూశారు. ఓటమి తర్వాత అతను భయపడ్డాడు. ఎందుకంటే ఇది ప్రపంచకప్‌లో ఫైనల్ మ్యాచ్. అన్ని మ్యాచ్‌లు గెలిచి. ఇక్కడి వరకు వచ్చింది. ఆ మ్యాచ్‌లో అతి పెద్ద విషయం ఏమిటంటే రోహిత్ తొందరగానే ఔటయ్యాడు" అంటూ చెప్పుకొచ్చాడు.

# ఐపీఎల్‌లో విలువ పెరిగింది



## 'అన్‌క్యాప్డ్' నుంచి 'క్యాప్డ్'గా మారిన నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ కొనసాగిస్తే కనీస విలువ రూ.11 కోట్లు ,ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకుంటాయో లేదో!

భారత క్రికెట్ జట్టు తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాలనేది ప్రతీ యువ క్రికెటర్ కల. ప్రతిభకు తోడు శ్రమ, పట్టుదల, పోరాటంతో సత్తా చాటి గుర్తింపు తెచ్చుకున్న ఇద్దరు కుర్రాళ్లకు ఆదివారం అలాంటి గొప్ప అవకాశం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, ఢిల్లీ పేస్ బౌలర్ మయాంక్ యాదవ్ బంగ్లాదేశ్‌తో తొలి టి20 మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేశారు. ఇప్పుడు ఈ ఇద్దరు ఆటగాళ్ల టీమిండియా తరఫున 'బ్లూ జెర్సీ'లో ఆడటం మాత్రమే కాదు... వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కూడా తమ విలువను అమాంతం పెంచుకున్నారు. వీరిద్దరిని వచ్చే సీజన్ కోసం భారీ మొత్తం చెల్లించి ఆయా ఫ్రాంచైజీలు కొనసాగిస్తాయా అనేది ఆసక్తికరం. ఐపీఎల్-2025 వేలానికి ముందు ఫ్రాంచైజీలు తాము కొనసాగించే ఆటగాళ్ల పేర్లను వెల్లడించేందుకు ఈ నెల 31 వరకు గడువు విధించారు. ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ సిరీస్‌కు ముందు వరకు వీరిద్దరు 'అన్‌క్యాప్డ్' ప్లేయర్లే. ఇప్పుడు భారత్‌కు ప్రాతినిధ్యం వహించడంతో 'క్యాప్డ్' ప్లేయర్లుగా మారిపోయారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం గత ఐపీఎల్‌లో ఆడి వచ్చే ఐపీఎల్ వేలానికి ముందు భారత్‌కు ఆడితే 'క్యాప్డ్ ప్లేయర్'గా అతనికి సంబంధించిన వేలం నిబంధనలన్నీ మారిపోతాయి. 2024 సీజన్‌లో నితీశ్ రెడ్డి సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున, మయాంక్ యాదవ్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడారు.

### నిబంధనలు ఇలా...

ఐపీఎల్-2025 కోసం గరిష్టంగా ఆరుగురు ఆటగాళ్లను టీమ్‌కు కొనసాగించేందుకు అవకాశం ఉంది. ఇందులో కనీసం ఒకరైనా 'అన్‌క్యాప్డ్' ప్లేయర్ అయి ఉండాలి. కొనసాగించే తొలి ముగ్గురు ప్లేయర్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ.11 కోట్లు చొప్పున ఫ్రాంచైజీలు చెల్లించాలి. ఆ తర్వాత నాలుగో, ఐదో ఆటగాడికి ఇదే వరస కొనసాగుతుంది. అంటే రూ. 18 కోట్లు, రూ.14 కోట్లు ఇవ్వాలి. ఈ ఐదుగురు అంతర్జాతీయ ప్లేయర్లు అయి ఉంటే ఆరో ఆటగాడు కచ్చితంగా 'అన్‌క్యాప్డ్' అవుతాడు. అతనికి కనీసం రూ.4 కోట్లు ఇవ్వాలి. ఐదుగురుని అట్టి పెట్టుకోకుండా ముగ్గురు చాలు అని భావించే ఫ్రాంచైజీలకు అవకాశం

ఇచ్చేందుకు కూడా రెండు దశలుగా ఈ మొత్తాలను నిర్ణయించారు.

వీరికి అవకాశం ఉందా...

నితీశ్ రెడ్డి గత ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున మంచి ప్రదర్శనతో గుర్తింపు తెచ్చుకున్నాడు. 142.92 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు చేసిన అతను ఏకంగా 21 సిక్సర్లు బాదాడు. దీని ప్రకారం చూస్తే 'అన్‌క్యాప్డ్'గా అతడిని కనీసం రూ. 4 కోట్లకు హైదరాబాద్ కొనసాగించే అవకాశం కనిపించింది. అయితే ఇప్పుడు క్యాప్డ్ కావడంతో తొలి ఐదుగురు ఆటగాళ్లలో ఒకరిగా ఎంచుకోవాలి. కమిన్స్, హెడ్, క్లాసెన్, అభిషేక్ శర్మవంటి ఆటగాళ్లు ఉన్న నేపథ్యంలో నితీశ్‌ను కనీసం ఐదో ఆటగాడిగా రూ. 11 కోట్లకు కొనసాగిస్తారా అనేది సందేహమే! అతడిని విడుదల చేసి వేలంలో 'రైట్ టు మ్యాచ్' ద్వారా సొంతం చేసుకునేందుకు సన్‌రైజర్స్‌కు మరో అవకాశం ఉంటుంది. మయాంక్ విషయంలో మాత్రం లక్నో సానుకూలంగా ఉండవచ్చు. గత సీజన్‌లో ఆడింది నాలుగు మ్యాచ్‌లే అయినా అతను తన వేగంతో ఎంతో ప్రభావం చూపించాడు. కేవలం 12.14 సగటుతో 7 వికెట్లు తీశాడు. ఇప్పుడు భారత్ తరఫున ఆడిన తర్వాత అలాంటి ఆటగాడిని వదులుకునేందుకు సూపర్ జెయింట్స్ ఇష్టపడకపోవచ్చు. లక్నో




మెంటార్‌గా ఉన్న జహీర్ ఖాన్ కూడా మయాంక్‌పై ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. కాబట్టి కనీసం ఐదో ప్లేయర్‌గా రూ.11 కోట్లు చెల్లించి తమతో కొనసాగించవచ్చు. ఇద్దరిలో ఎవరినీ ఇరు జట్లు కొనసాగించకపోయినా...వేలంలోకి వెళితే భారీ మొత్తం లభించేందుకు కూడా ఆస్కారం ఉంది.

### కల నిజమైంది: నితీశ్ రెడ్డి

గ్వాలియర్: భారత జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్ సంతోషం వెలిబుచ్చారు. తమ కెరీర్‌లో ఇది అత్యుత్తమ క్షణంగా అభివర్ణించారు. తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఎంతో ప్రోత్సహించినట్లు ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు వెల్లడించారు. 'భారత్‌లో క్రికెట్ ఆడే ఎవరికైనా ఇది అద్భుతంలాగే అనిపిస్తుంది. టీమిండియా తరఫున ఆడే అవకాశం రావడంతో నా కల నిజమైనట్లుగా భావించాను. సహజంగానే కొంత ఉత్కంఠ, ఆందోళన ఉన్నా ఆ తర్వాత మెల్లగా ఆటను ఆస్వాదించాను. నాకూ, నా కుటుంబానికి ఇది గర్వకారణమైన క్షణం. టీమ్‌లో చాలా మంది సీనియర్ ఆటగాళ్లతో పాటు కోచింగ్ బృందం నుంచి మంచి మద్దతు లభించింది. బౌలింగ్‌లోనూ నాకు మంచి సూచనలు లభించాయి. కెప్టెన్ సూర్య నాపై ఎలాంటి ఒత్తిడి దరి చేరకుండా ప్రశాంతంగా బౌలింగ్ చేసే అవకాశం కల్పించాడు. తొలి మ్యాచ్ అనిపించకుండా స్వేచ్ఛగా ఆడమని చెప్పాడు' అని నితీశ్ రెడ్డి వివరించాడు. తొలి మ్యాచ్‌లో మయాంక్ కూడా భావోద్వేగభరితమయ్యాడు. 'నేను మ్యాచ్ ఆడుతున్నానని తెలియగానే గత నాలుగు నెలలు నా కళ్ల ముందు మెదిలాయి. పైగా గాయం నుంచి కోలుకొని వస్తున్నాను కాబట్టి అదనపు ఒత్తిడి నాపై ఉంది. అయితే కెప్టెన్ సూర్య నేను రనప్ తీసుకుంటున్న సమయంలో నా వద్దకు వచ్చి నువ్వు ఎలా బౌలింగ్ చేయగలనని భావిస్తోవో అలాగే చేయి అతని ధైర్యం నింపాడు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌తో గతంలో పని చేసిన అనుభవం కూడా పనికొచ్చింది' ని మయాంక్ చెప్పాడు.

# యన్‌సిఏ లో టీమిండియా స్టార్ క్రికెటర్.. కారణం ఇదే!

టీమిండియా స్టార్ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ రంజీ ట్రోఫీ 2024-25 ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. ఈ ఇరానీ కప్ హీరో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ)కి చేరుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్ తుదిజట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు.

### డబుల్ సెంచరీ

ఈ క్రమంలో దులిప్ ట్రోఫీ తాజా ఎడిషన్‌తో పాటు... ఇరానీ కప్-2024లో ముంబై తరఫున బరిలోకి దిగాడు. లక్నోలో అక్టోబరు 1-5 వరకు రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన ఈ రెడ్‌బాల్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో చెలరేగాడు. తద్వారా ముంబై ఇరానీ కప్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 222 పరుగులతో అజేయంగా నిలిచిన సర్ఫరాజ్ ఖాన్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు టీమిండియా సెలక్టర్లకు సవాల్ విసిరాడు. ఈ నేపథ్యంలో అతడిని బీసీసీఐ.. ఎన్సీఏకు పంపించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. కివీస్‌తో సిరీస్‌కు అతడిని పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఏడాది ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టెస్టు సిరీస్ సందర్భంగా సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేసిన విషయం తెలిసిందే.

### స్ట్రాంగ్‌గా రీ ఎంట్రీ


కేఎల్ రాహుల్ గాయం కారణంగా దూరం కావడంతో అతడి స్థానంలో జట్టులోకి వచ్చిన ఈ ముంబై బ్యాటర్ వరుస అర్ధ శతకాలతో దుమ్మురేపాడు. అయితే, బంగ్లాతో సిరీస్ సందర్భంగా రాహుల్ తిరిగి రావడంతో అతడికి మళ్లీ మొండిచేయి ఎదురైంది. అయితే,ఈసారి మరింత స్ట్రాంగ్‌గా రీ ఎంట్రీ ఇచ్చేందుకు చేయి ఎదుసర్ఫరాజ్ సిద్ధమైపోయాడు. కాగా ఇప్పటికే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు చేరువైన టీమిండియా.. బంగ్లాతో టీ20 సిరీస్ తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడనుంది. అక్టోబరు 16 నుంచి ఈ సిరీస్ ఆరంభం కానుంది. అయితే, అక్టోబరు 11 నుంచే రంజీల్లో ముంబై తమ ప్రయాణం మొదలుపెట్టబోతోంది. బరోడాతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. దీంతో సర్ఫరాజ్ ఖాన్ ఈ మ్యాచ్‌కు దూరం కానున్నట్లు పీటీఐ వెల్లడించింది.





# వైట్ సారీలో బుట్టబొమ్మ గుబులు పుట్టించేలా!

ఫ్యాషన్ వరల్డ్ లో ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు కంటెంట్ ఉంటుంది. సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ద తీసుకుంటుంది. డిజైనర్ దుస్తులైనా...సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా సొగసరి చీరందంలో తళుకులీనింది. ఇదిగో ఇక్కడిలో తెలుపు చీర..రవికలో అగ్గిరాజేస్తుంది. పూజ స్కిన్ టోన్ ని తెలుపు అందం పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేసింది. సాధారణ తెలుపు వర్ణం పలుచని చీరపై పొడి డిజైన్ తో కూడిన బ్లౌజు ఎంపిక చేసుకుంది. సారీ కంటే అమ్మడి స్కిన్ టోన్ సారీని డామినేట్ చేస్తుంది. ఇక అమ్మడు ఎంపిక చేసుకున్నయాక్సరసీస్ మరింత అందంగా తీర్చిదిద్దాయి. చెవులకు ఎంపిక చేసుకున్న దిద్దులు మరింత పెద్దవిగా పేస్ ని మ్యాచ్ చేస్తున్నాయి. నుదిటిన తెలుపు రంగు స్టికర్ పెట్టుకుంది. మ్యాకప్ సైతం లైట్ గా వేసుకుంది. పెదాలకు పూసిన లిప్ స్టిక్ ప్రతీది చీరని మ్యాచ్ చేస్తూ అలంకరించుకున్నవే. చీరందంలో అమ్మడు వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ఒక్కో పిక్ లో ఒక్కో ప్రత్యేకతను హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక పూజా కెరీర సంగతి చూస్తే..టాలీవుడ్ నుంచి ఎంత సాలిడ్ గా వెళ్లిందో? అంతే సాలిడ్ గా అమ్మడు సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న విషయం తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య సరసన ఓ కొత్త సినిమాకి ఇటీవలే సంతకం చేసింది. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. అలాగే కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ పూజ అవకాశం అందుకుంది.




# 'శ్వాగ్' శ్వాగ్

'శ్వాగ్' మూవీ రివ్యూ

నటీనటులు: శ్రీ విష్ణు-రీతూ వర్మ-మీరా జాస్మిన్-దక్ష నగార్కర్-వడివుక్కరసి-గోపరాజు రమణ-సునీల్-రవిబాబు-గెటప్ శీను-పృథ్వీ-శరణ్య ప్రదీప్ తదితరులు

సంగీతం: వివేక్ సాగర్


ఛాయాగ్రహణం: వేదరామన్ శంకరన్ నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్




రచన-దర్శకత్వం: హాసిత్ గోలి వైవిధ్యమైన సినిమాలతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు శ్రీ విష్ణు. అతడి నుంచి వచ్చిన కొత్త చిత్రం.. శ్వాగ్. ఇంతకుముందు శ్రీ విష్ణుతో 'రాజ రాజ చోర' లాంటి సక్సెస్ ఫుల్ మూవీని అందించిన హాసిత్ గోలి ఈ చిత్రాన్ని రూపొందించడంతో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. క్రేజీ టీజర్.. ట్రైలర్లతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన 'శ్వాగ్' ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఘన చరిత్ర ఉన్న శ్వాగణిక వంశానికి చెందిన భారీ నిధిని వారి వారసులకు అందించాలని మరో వంశానికి చెందిన ప్రతినిధులు ఎదురు చూస్తుంటారు. కానీ శ్వాగణిక వంశ వారసులెవరన్నదే అంతుబట్టకుండా ఉంటుంది. ఈ స్థితిలో ఎస్ఐగా పని చేసే భవబూతి (శ్రీ విష్ణు).. అనుభూతి (రీతూ వర్మ) వేర్వేరుగా తామే శ్వాగణిక వంశ వారసులమని వస్తారు. తర్వాత వీరికి సింగ (శ్రీ విష్ణు) కూడా తోడవుతాడు. వారిలో ఎవరు నిజమైన వారసులనే విషయం తేల్చడానికి కొన్ని పరీక్షలు చేస్తారు. ఈ క్రమంలో అనేక మలుపులు చోటు చేసుకుంటాయి. ఆ మలుపులేంటి.. ఇంతకీ శ్వాగణిక వంశ చరిత్ర ఏంటి.. ఇంతకీ ఈ వంశానికి నిజమైన వారసులెవరు.. ఈ నిధి ఎవరికి దక్కింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ:

శ్వాగ్.. ఈ పేరుతో ఓ సినిమా తెరకెక్కడమే చిత్రం. దానికి 'శ్వాగణిక వంశానికి స్వాగతం' అంటూ పెట్టిన క్యాప్షన్ ఇంకా చిత్రంగా అనిపించింది. శ్వాగ్ అంటూ ట్రెండీగా అనిపించే టైటిల్ పెట్టి.. రాజులు రాజ్యాలు వంశాలు అంటూ పాత విషయాలతో కథ నడిపించడమేంటా అనే ఆశ్చర్యం ప్రేక్షకుల్లో కలిగింది. కథేంటో అర్థం కాకపోయినా క్రేజీగా అనిపించిన టీజర్.. ట్రైలర్ 'శ్వాగ్' వ్యవహారమేంటో చూడాలన్న కుతూహలం ఏర్పడింది. హాసిత్ గోలి ప్రేక్షకులు ఊహించలేని మలుపులున్న ఒక క్రేజీ కథతో విన్యాసం చేయాలని ప్రయత్నించాడు. కానీ ఐడియా ఎంత క్రేజీగా ఉన్నా.. దాన్ని అర్థమయ్యేలా.. ఆసక్తి రేకెత్తించేలా నరేట్ చేయడంలోనే సినిమా సక్సెస్ ఆధారపడి ఉంది. ఐతే ప్రేక్షకులకు కొత్తగా ఏదో ఇవ్వాలనే హాసిత్ ప్రయత్నం మెచ్చదగిందే అయినా.. ప్రేక్షకకుల ఆసక్తిని నిలిపి ఉంచలేని కథనం.. సన్నివేశాల్లో గందరగోళం వల్ల 'శ్వాగ్' అంచనాలను అందుకోలేకపోయింది. అలా అని ఇది తీసిపడేయద్ద సినిమా అయితే కాదు. రొటీన్ కు భిన్నమైన సినిమా చూడాలనుకునేవారిని ఇది ఎంగేజ్ చేస్తుంది. 'శ్వాగ్' ప్రోమోలు చూస్తే ఇది ఆడ-మగ తేడాల గురించి చర్చిస్తూ.. ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో నడిచే కథలా అనిపిస్తుంది. దాని మీద కొంత కథ నడిచినా.. అంతకుమించిన విషయం ఇందులో ఒకటి ఉంది. ఆడ.. మగ కాని వ్యక్తులు కుటుంబం నుంచి సమాజం వరకు ఎదుర్కొనే ఇబ్బందులు.. వివక్ష గురించి ఇందులో చాలా హృద్యంగా చెప్పే ప్రయత్నం చేశాడు హాసిత్ గోలి. సమాజంలో ఆడవాళ్ల కంటే వీళ్లు ఎదుర్కొనే వివక్ష పెద్దదని.. ఇది ఇంటి నుంచే మొదలవుతుందని.. ఏ రకమైన లింగ వివక్షా సమర్థనీయం కాదని చెప్పడం ఈ కథ ఉద్దేశం. ఐతే మన మెదళ్లలో ఏళ్ల నుంచి నాటుకుపోయిన అభిప్రాయాల కారణంగా ఇలాంటి విషయాలు తెర మీద చర్చిస్తే కొంత ఇబ్బందిగా అనిపించడం సహజం. 'శ్వాగ్'ను ఒక క్రేజీ ఎంటర్టైనర్ గా భావించి థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులకు ఈ అంశం షాక్ ఇస్తుంది. హాసిత్ గోలి ఒక నిబద్ధతతో ఈ టాపిక్ ను డీల్ చేశాడని అర్థమవుతుంది. కానీ వినోదాన్ని ఆశించే ప్రేక్షకులకు మెలో డ్రమటిక్ మూవీని చూపించడం రుచించకపోవచ్చు. కానీ కాస్త మనసు పెట్టి చూస్తే ఆ అంశం హృద్యంగా అనిపిస్తుంది. ఈ అంశాన్ని ప్రేక్షకులందరూ ఒకేలా తీసుకోకపోవచ్చు. అదే సమస్య. 400 ఏళ్ల కిందటి నేపథ్యంతో మొదలుపెట్టి ఇప్పటి కాలం వరకు వివిధ దశల్లో 'శ్వాగ్' కథను నడిపించాడు దర్శకుడు. శ్వాగణిక అనే వంశానికి చెందిన భారీ నిధిని ఎవరు చేసుకుంటారనే నేపథ్యంలో ఈ కథను మొదలుపెట్టిన తీరు ఆసక్తి రేకెత్తిస్తుంది. భవభూతి.. అనుభూతి.. సింగ.. ఈ ముగ్గురి పాత్రలకు సంబంధించిన బ్యాక్ స్టోరీలతో ప్రథమార్ధం సాగుతుంది. ఇందులో భవభూతి కథ ఆసక్తి రేకెత్తిస్తుంది. తన భార్యగా చేసిన మీరా జాస్మిన్ నటన.. తన పాత్ర సినిమాకు పెద్ద బలం. ఆ ఎపిసోడ్ వరకు ఆసక్తికరంగా డీల్ చేసిన హాసిత్.. అనుభూతి.. సింగ్ పాత్రల విషయంలో మాత్రం నిరాశపరిచాడు. నరేషన్లో కన్ఫ్యూజన్ ప్రేక్షకులకు కొంత చికాకు పెడుతుంది. ఐతే పడుతూ లేస్తూ సాగే 'శ్వాగ్' ప్రథమార్ధం విరామ సమయానికి మంచి మలుపు తీసుకుంటుంది. ఆడ వేషంలో శ్రీవిష్ణు పాత్ర ప్రవేశంతో సినిమా ఆసక్తికరంగా మారుతుంది. ఇంటర్వెల్ క్రేజీగా అనిపిస్తుంది. ఇక ద్వితీయార్ధంలో ఒకప్పుడున్న మాతృస్వామ్య వ్యవస్థ గిట్టని ఓ రాజు.. దాన్ని మార్చి పితృస్వామ్య వ్యవస్థను ఎలా నెలకొల్పాడు అన్నది కొంచెం క్రేజీగా చూపించాడు హాసిత్ ఇందులో. ఐతే రాజుల కాలం నాటి ఆ ఎపిసోడ్ ఫన్నీగా అనిపిస్తుంది తప్ప కథకు అవసరమైన బలాన్ని తీసుకురాలేకపోయింది. ఇక శ్రీ విష్ణునే పోషించిన హిజ్రా పాత్ర మీదే ద్వితీయార్ధంలో చాలా వరకు కథ నడుస్తుంది. అది పూర్తిగా ఎమోషనల్ టచ్ తో సాగడం వల్ల ద్వితీయార్ధం ప్రేక్షకులకు భారంగా అనిపిస్తుంది. రాను రాను కథలో వేగం మరీ నెమ్మదించడంతో ప్రేక్షకులు బోర్ ఫీలవుతారు. కానీ తర్వాత ఏం జరుగుతుంది.. ఈ కథ ఎలా ముగుస్తుంది అనే ఆసక్తి ప్రేక్షకులను చివరి వరకు కూర్చునేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు బాగున్నాయి. అక్కడ మంచి డైలాగులు పడ్డాయి. చివరగా ఇచ్చిన సందేశం గొప్పగా అనిపిస్తుంది. ఈ కథను ఇంకా వినోదాత్మకంగా.. గందరగోళం తగ్గించి చెప్పాల్సిందనిపిస్తుంది. భిన్న పాత్రల్లో శ్రీ విష్ణు పెర్ఫామెన్స్ అదిరిపోయినా.. కథ కొత్తగా అనిపించినా.. ఇచ్చిన సందేశం బాగున్నా.. ఏదో మిస్ అయిన ఫీలింగ్ కలుగుతుంది 'శ్వాగ్'లో.



నటీనటులు: శ్రీ విష్ణుకు ఇది కెరీర్లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా. ఐదు భిన్నమైన పాత్రలు.. వాటిలో మరెన్నో వేషాలతో అతను ప్రేక్షకులను విస్మయానికి గురి చేస్తాడు. ఏ పాత్రకు ఆ పాత్ర వేరుగా అనిపించేలా అతను పెర్ఫామ్ చేసిన తీరు అసామాన్యం. ముఖ్యంగా హిజ్రా పాత్రలో విష్ణు అప్పీయరెన్స్.. తన నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటి పాత్రను ఇంత కన్విన్సింగ్ గా చేయడం చిన్న విషయం కాదు. మిగతా పాత్రల్లోనూ తను రాణించాడు. ఆయా పాత్రలకు తగ్గట్లుగా మేకప్.. హావభావాల విషయంలో అతనెంత కష్టపడి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి భిన్నమైన కథకు ఓకే చెప్పడం కూడా అభినందనీయం. మీరా జాస్మిన్ రెండో ఇన్నింగ్స్ లో బెస్ట్ రోల్ చేసింది. ఆమె చూడ్డానికి చక్కగా అనిపించడమే కాక.. చక్కగా నటించి మెప్పించింది. రీతూ వర్మ పాత్ర అనుకున్నంత స్థాయిలో లేదు. మహారాణిగా కాసేపు ఓకే అనిపించినా.. అక్కడ తన పరిధి తగ్గిపోయింది. మోడర్న్ అమ్మాయిగా తన పాత్ర.. నటనలో ఏమంత్ర ప్రత్యేకత కనిపించదు. దక్ష నగార్కర్ క్యారెక్టర్ నామమాత్రం. వడి వుక్కరసి.. గోపరాజు రమణ సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. సునీల్ జస్ట్ ఓకే అనిపించాడు. రవిబాబు.. గెటప్ శీను బాగానే చేశారు. మిగతా నటీనటులు మామూలే. సాంకేతిక వర్గం: నవతరం దర్శకులు రూపొందించే ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలకు వివేక్ సాగర్ ఆస్థాన సంగీత దర్శకుడు అయిపోయాడు. అతను ఎప్పట్లాగే నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు. ఆద్యంతం మంచి జోష్ తో నడుస్తుంది సంగీతం. ఐతే పాటలు ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. శ్రీ విష్ణు-మీరా జాస్మిన్ మధ్య వచ్చే మెలోడీ కొంచెం ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు సాధారణం. వేదరామన్ శంకరన్ ఛాయాగ్రహణం బాగుంది. నిర్మాణ విలువలు సినిమాకు పెద్ద ప్లస్. ఇలాంటి కథను నమ్మి రాజీ లేకుండా నిర్మించడం అభినందనీయం. హీరో-దర్శకుడు కాంబినేషన్ చూసి ఇది చిన్న సినిమా అనుకుంటాం కానీ.. ఆ ఫీలింగ్ రాకుండా రిచ్ గా తీశారు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ హాసిత్ గోలి స్క్రిప్టు విషయంలో ఎంతో కసరత్తు చేసిన విషయం అర్థమవుతుంది. ప్రేక్షకుల అంచనాలకు అందని విధంగా కథను నడిపించాలనే అతడి తపన ప్రశంసనీయం. కానీ ఎంత కొత్తగా ప్రయత్నించినా.. అది కన్విన్సింగ్ గా ఉండడం కీలకం. 'శ్వాగ్' ఆ విషయంలోనే తడబడింది. విడివిడిగా కొన్ని ఎపిసోడ్ల వరకు ఓకే అనిపించినా.. ఓవరాల్ గా 'శ్వాగ్'తో హాసిత్ అంచనాలను అందుకోలేకపోయాడు. చివరగా: శ్వాగ్.. క్రేజీ కథలో సోసో కథనం రేటింగ్-2.5/5



# గాజులు కాదు గవ్వలు.. త్రిప్తీ స్టన్నింగ్ ఎలివేషన్

యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో యువ హృదయాలను దోచుకుంది త్రిప్తి దిమ్రీ. సందీప్ వంగా ఈ అమ్మడిని తెరపై చూపించిన విధానం ఒక కిక్కు. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ తో త్రిప్తీ ఫేట్ అమాంతం మారిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ కోసం కోట్లాది రూపాయల పారితోషికాన్ని ఈ బ్యూటీ అందుకుంటోంది. ఇప్పటికిప్పుడు ఆషిఖి 3 , ధడక్ 2 సహా పలు సీక్వెల్ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోను ఐటమ్ నంబర్లకు సంతకాలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ప్రకటనల ద్వారాను త్రిప్తీ బాగానే ఆర్జిస్తోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్ కి నిరంతర ట్రీట్ ని అందిస్తోంది. త్రిప్తీ తాజా ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అందమైన డిజైనర్ పరికిణీ.. దానికి కాంబినేషన్ గా క్రీమ్ కలర్ బ్లౌజ్ లో త్రిప్తీ రియల్ స్టన్నర్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త్రిప్తీ జడలు హెయిర్ కట్.. దానికి కాంబినేషన్గా చేతులకు బరువైన డిజైనర్ గాజులు, కంకణాలతో తన లుక్ ని మరింతగా ఎలివేట్ చేసాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. త్రిప్తీ స్టన్నింగ్ లుక్ కి యువతరం ఫిదా అయిపోతోంది. బ్యూటిఫుల్.. లవ్ లీ అంటూ హార్ట్ ఈమోజీలను అభిమానులు షేర్ చేస్తున్నారు. త్రిప్తీ నటించిన పలు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది. తన సహనటుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 90ల నాటి కొత్తగా పెళ్లయిన జంట పోగొట్టుకున్న సెలి టేప్ గురించిన కామెడీ. టైటిల్ జంటగా రాజ్‌కుమార్ - త్రిప్తి లతో పాటు ఈ చిత్రంలో మల్లికా షెరావత్, విజయ్ రాజ్, రాకేష్ బేడి, అర్చన పురాణ్ సింగ్, టికు తల్సానియా, ముఖేష్ తివారీ కూడా నటించారు. విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియో అక్టోబర్ 11 న థియేటర్లలో విడుదల కానుంది. అలియా భట్ జిగ్రాతో ఈ మూవీ ఢీకొంటుంది.



# నిధి అగర్వాల్.. పట్టుచీరలో చందమామలా..

నిధి అగర్వాల్ ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను కట్టిపడేస్తోంది. ఇటీవల షేర్ చేసిన ఫొటోలలో ఆమె సంప్రదాయ చీరలో పట్టు చీర కట్టుకుని, అందమైన ఆభరణాలు ధరించి కనిపిస్తోంది. ఆమె పసుపు రంగు చీరలో, విభిన్నమైన ఆభరణాలతో తన అందాన్ని మరింత హైలైట్ చేయడం జరిగింది. నిధి సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌తో తన అభిమానులను మరోసారి అలరించింది. ఈ ఫోటోల్లో నిధి అగర్వాల్ సంప్రదాయ లుక్‌కి తోడు, ఆమె పెట్టుకున్న గజరాలు, అందమైన నగలు ఆమెను మరింత రాచరికమైన లుక్‌కి చేరువ చేశాయి. సోషల్ మీడియాలో ఆమె అభిమానులు ఈ లుక్‌కి ఫిదా అయ్యారు. ‘ 'Yes, I am their Bangaram” అనే క్యాప్షన్‌తో ఈ ఫోటోను షేర్ చేసిన నిధి తన గ్లామర్‌కి ఎలాంటి సరిహద్దు ఉండదని మరోసారి నిరూపించింది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తూ ఉన్న నిధి అగర్వాల్, తన కెరీర్‌లో దూసుకుపోతుంది. ప్రస్తుత తెలుగు సినిమాల్లో మంచి స్థానం సంపాదించుకున్న నిధి, వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఈ చీరలో కనిపించిన ఆమె లుక్‌కి సంబంధించిన ఫోటోలు అభిమానుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ అందుకుంటున్నాయి. నిధి అగర్వాల్ నటనతో పాటు తన ఫ్యాషన్ ఎంపికలతో కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోందికర్షిస్తోం. టాలెంట్‌తో పాటు గ్లామర్‌కి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆమెకు ఇంతటి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. ఇక అమ్మడికి %అమా%ంఅర్జెంటుగా ఒక మంచి సక్సెస్ రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం చేస్తున్న సినిమాలలో బిగ్ మూవీగా హరహర వీరమల్లు తెరకెక్కుతోంది. మరి నిధికి ఆ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296